



# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
మన దునియా
మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాలు, మండలాలు మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేయుటకు అవకాశం కల్పిస్తోంది.
రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...
9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 251 | మే 9 శనివారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


మన దునియా

# మన దునియా వరుస కథనాల ఎఫెక్ట్..

# ఇద్దరు తహశీల్దార్ల బదిలీ!


వరుస కథనాలు.. ఫలితం!




- జిల్లాలో సంచలనం రేపిన "మన దునియా" వరుస కథనాల ప్రభావం
- ఆరోపణలు, ఫిర్యాదులపై ఉన్నతాధికారుల దృష్టి
- సమీక్ష అనంతరం ఇద్దరు తహశీల్దార్ల బదిలీ నిర్ణయం

## వరుస కథనాలతో కలకలం!

- కొంతకాలంగా వివిధ అంశాలపై వెలుగులోకి వచ్చిన కథనాలు ప్రజల్లో చర్చకు దారితీయగా, ఉన్నతాధికారుల దృష్టి కూడా ఈ వ్యవహారంపై పడినట్లు సమాచారం.
- దీంతో పరిపాలనా స్థాయిలో జరిగిన సమీక్ష అనంతరం బదిలీ నిర్ణయం తీసుకున్నారనే ప్రచారం కొనసాగుతోంది.



జిల్లా కలెక్టర్ కార్యాలయము
(ప్రత్యేక గుంటి)
జిల్లా: వరంగల్ - 506002, తెలంగాణ

బదిలీ ఉత్తర్వులు

తేది: 09-05-2026

పరిపాలన కారణాలవల్ల జిల్లాలో కింది ఇద్దరు తహశీల్దార్లను బదిలీ చేయడమైనది.

| స.నో. | పేరు | ప్రస్తుతం | బదిలీ అయినది |
|---|---|---|---|
| 1. | నరేష్ | తహశీల్దార్, దొంకేశ్వర్ | తహశీల్దార్, కమ్మర్పల్లి |
| 2. | ప్రసాద్ | తహశీల్దార్, కమ్మర్పల్లి | తహశీల్దార్, దొంకేశ్వర్ |

తక్షణమే ఈ ఉత్తర్వులు అమల్లోకి వస్తాయి.

(జిల్లా త్రిపాఠి (AS)
జిల్లా కలెక్టర్

- అవినీతి, నిర్లక్ష్యంపై వెలుగు చూసిన కథనాలు
- ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిస్తున్న పత్రిక
- బాధ్యులపై చర్యలకు దారితీసిన కథనాల శక్తి
- పారదర్శక పాలన కోసం మన దునియా నిరంతర పోరాటం

## పరిపాలన కారణాలతోనే బదిలీలు

నరేష్ తహశీల్దార్, దొంకేశ్వర్ → బదిలీ → తహశీల్దార్, కమ్మర్పల్లి

ప్రసాద్ తహశీల్దార్, కమ్మర్పల్లి → బదిలీ → తహశీల్దార్, దొంకేశ్వర్

## ప్రజా గళానికి నిదర్శనం.. మన దునియా కలం కత్తరించదు!

**మన దునియా,నిజామాబాద్ జిల్లా:మే 08 ప్రతినిధి**

జిల్లాలో సంచలనం రేపిన "మన దునియా" వరుస కథనాల ప్రభావం అధికార యంత్రాంగంలో స్పష్టంగా కనిపిస్తున్నట్లు చర్చ జరుగుతోంది. ఆరోపణలు, ఫిర్యాదులు, వివాదాల నేపథ్యంలో ఇద్దరు తహసీల్దార్లను బదిలీ చేసిన వ్యవహారం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది.కొంతకాలంగా వివిధ అంశాలపై వెలుగులోకి వచ్చిన కథనాలు ప్రజల్లో చర్చకు దారితీయగా, ఉన్నతాధికారుల దృష్టి కూడా ఈ వ్యవహారంపై పడినట్లు సమాచారం. దీంతో పరిపాలనా స్థాయిలో జరిగిన సమీక్ష అనంతరం బదిలీ నిర్ణయం తీసుకున్నారనే ప్రచారం కొనసాగుతోంది.జిల్లాలో ఇద్దరు తహశీల్దార్లు బదిలీ అయ్యారు. ఈ మేరకు కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం ఉత్తర్వులు జిల్లాలో ఇద్దరు తహశీల్దార్లు బదిలీ జారీ చేశారు. మన దునియా లో వరుస కథనాలు రావడంతో. జిల్లా కలెక్టర్ తాసిల్దార్ పై వెంటనే బదిలీ చేశారు. (మిగతా 2వ పేజీలో..)

## హైదరాబాద్‌లో ప్రధాని మోదీ పర్యటన..

## ఆ ప్రాంతాల్లో డ్రోన్లు ఎగురవేయవద్దు!


ఎల్లుండి హైదరాబాద్‌కు రానున్న ప్రధాని మోదీ

బేగంపేట, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఆంక్షలు

రేపు అర్ధరాత్రి నుంచి 24 గంటల పాటు అమల్లో ఆంక్షలు

డ్రోన్లు, పారా గ్లైడర్లను ఎగురవేయడం నిషేధం

ఎల్లుండి (మే 10) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో పర్యటించనున్నారు. రాష్ట్రంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో జరగనున్న బహిరంగ సభలో పాల్గొంటారు. మోదీ పర్యటన నేపథ్యంలో పోలీసులు హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో (మిగతా 2వ పేజీలో..)



## పభుత్వ ఏర్పాటులో జాప్యం వద్దు... రాజ్యాంగబద్ధంగా నడుచుకోండి: గవర్నర్‌కు స్టాలిన్ సూచన

ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని గవర్నర్‌ను కోరిన స్టాలిన్

ఎన్నికల ఫలితాలు వెలువడి, పాత అసెంబ్లీ రద్దయిన నేపథ్యంలో వినతి

ప్రభుత్వ ఏర్పాటులో జాప్యం తగదని

డీఎంకే తరఫున స్పష్టం చేసిన స్టాలిన్

తమిళనాడులో కొత్త ప్రభుత్వ

2



## వెంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం కొడంగల్ ప్రతిష్ఠను మరింత పెంచుతుంది: రేవంత్ రెడ్డి

కొడంగల్ బాలాజీ ఆలయ పునర్నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన సీఎం

అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా గ్రూపులు పక్కన పెట్టాలన్న సీఎం

కొడంగల్‌ను రాష్ట్రానికే కాకుండా దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్న రేవంత్ రెడ్డి



వెంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం కొడంగల్ ప్రతిష్ఠను మరింత పెంచుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కర్ణాటకలోని భక్తులకు కూడా ఈ ఆలయం మరింత చేరువగా ఉంటుందని అన్నారు. కొడంగల్‌లో శ్రీ మహాలక్ష్మి (మిగతా 2వ పేజీలో..)

## విజయ్ అనే నేను.. ముహూర్తం ఫిక్స్- రాహుల్ కు ఆహ్వానం.. సినీ ప్రముఖులు రాక..!!

**మన దునియా,తమిళనాడు:మే 08**

తమిళనాడు కొత్త చరిత్ర. సినీ రంగం నుంచి ముఖ్యమంత్రి పీఠం కు చేరిన మరో రియల్ హీరో. తొలి సారి ఎన్నికల బరిలోకి దిగి అయిదు దశాబ్దాల అనుభవం ఉన్న పార్టీలను మట్టి కరిపించిన విజయ్ ఇప్పుడు తమిళనాడు ముఖ్యమంత్రి అవుతున్నారు.ఎన్నికల్లో విజయ్ కు ఓటర్లు అధిక మెజార్టీ కట్టబెట్టారు. లెక్కలు.. తేలని పొత్తులతో ప్రమాణ స్వీకారం ఆలస్యం అయింది. మెజార్టీ లెక్కల పై స్పష్టత రావటంతో.. విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారానికి లైన్ క్లియర్ అయింది. ఇందుకు ముహూర్తం ఖరారు అయింది. దేశం మొత్తం విజయ్ వైపు చూస్తున్న వేళ.. ప్రముఖుల సమక్షంలో.. ముఖ్యమంత్రిగా విజయ్ నాయకత్వంలో కొత్త ప్రభుత్వం కొలువు తీరనుంది.తమిళనాడు ఎన్నికల్లో విజయ్ సింగిల్ గా పోటీ చేసారు. ఏకంగా 108 స్థానాల్లో విజయం సాధించారు. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేల (మిగతా 2వ పేజీలో..)



మన దునియా

మన అక్షరం – మన ప్రపంచం

## విజయ్ అనే నేను.. ముహూర్తం ఫిక్స్- రాహుల్ కు ఆహ్వానం.. సినీ ప్రముఖులు రాక..!!

(మొదటి పేజీ తరువాయి)

మద్దతు కావాలి. విజయ్ పార్టీకి 108 వచ్చినా.. అందులో విజయ్ గెలిచిన రెండో సీటు ఉంది. దీంతో.. టీవీకే బలం 107. కాంగ్రెస్ మద్దతు ప్రకటించింది. ఆ పార్టీ అయిదు స్థానాల మద్దతు ఉందంటూ.. పూర్తి బలం అసెంబ్లీలో నిరూపించుకుంటానని.. ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని విజయ్ రెండు సార్లు గవర్నర్ ను కోరారు.అయితే, పూర్తిగా 118 సంఖ్యా బలంతో వస్తేనే ప్రభుత్వం ఏర్పాటు సాధ్యమవుతుంది అంటూ గవర్నర్ తేల్చి చెప్పారు. దీంతో.. రాజకీయంగా కొత్త లెక్కలు తెర మీదకు వచ్చాయి. కాగా.. విజయ్ ప్రభుత్వం ఏర్పాటు కు కావాల్సిన సంఖ్యా బలం పైన స్పష్టత వచ్చింది. వీసీకే నేత తిరమావళవన్ తాజాగా విజయ్ తో సమావేశం అయ్యారు. మద్దతు ఇచ్చేందుకు ముందుకొచ్చారు. ఆయనకు మంత్రి పదవి ఇచ్చేందుకు విజయ్ అంగీకరించారు.

**తమిళనాడులో విజయ్ కొత్త చరిత్ర**

వీసీకే నుంచి రెండు, సీపీఐ -2, సీపీఎం -2 స్థానాలతో విజయ్ కు కావాల్సిన 118 మంది ఎమ్మెల్యేల మద్దతు లభించింది. ఈ సంఖ్యతో గవర్నర్ ఇక విజయ్ ను ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించటం లాంఛనంగా కనిపిస్తోంది. అటు విజయ్ సైతం మరింత ఆలస్యం చేయకుండా అన్నీ కలిసి వస్తే రేపు (శనివారం) ప్రమాణ స్వీకారం చేసేందుకు సిద్దం అవుతున్నారు. మద్దతు ఇచ్చిన నాలుగు పార్టీలకు కేబినెట్ లో అవకాశం ఇవ్వనున్నారు.తన ప్రమాణ స్వీకారానికి కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ ను విజయ్ ఆహ్వానించారు. సినీ ప్రముఖులకు టీవీకే నేతలు ఆహ్వానం పలుకుతున్నారు. స్టాలిన్, పళిని స్వామిని ఆహ్వానించాలని నిర్ణయించారు. 20 మంది మత్రులతో విజయ్ తన ప్రభుత్వం ఏర్పాటుకు సిద్దమయ్యారు. అనుకున్నది అనున్నట్లుగా జరిగితే రేపు తమిళనాడు సీఎంగా విజయ్ ప్రమాణ స్వీకారం ఖాయమని టీవీకే నేతలు చెబుతున్నారు.

## మన దునియా వరుస కథనాల ఎఫెక్ట్... ఇద్దరు తహసీల్దార్ల బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

పరిపాలన కారణాలతో..

జిల్లాలో పరిపాలన కారణాలతోనే బదిలీలు చేపట్టినట్లు కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. డొంకేశ్వర్ తహశీల్దార్ నరేష్ను కమ్మర్పల్లికి బదిలీ చేశారు. అలాగే కమ్మర్పల్లి తహశీల్దార్ ప్రసాద్ను డొంకేశ్వర్కు బదిలీ చేశారు. తక్షణమే ఈ ఉత్తర్వులు అమల్లోకి వస్తాయని.. అధికారులు వెంటనే ఆయా స్థానాల్లో ఛార్జ్ తీసుకోవాలని తెలియజేశారు.

## హైదరాబాద్‌లో ప్రధాని మోదీ పర్యటన.. ఆ ప్రాంతాల్లో డ్రోన్లు ఎగురవేయవద్దు!

(మొదటి పేజీ తరువాయి)

ఆంక్షలు విధించారు.బేగంపేట, బోయిన్‌పల్లి, మారేడ్‌పల్లి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో రేపు అర్ధరాత్రి 12 గంటల నుంచి 24 గంటల పాటు డ్రోన్‌లు, పారాగ్లైడర్‌లు, రిమోట్ కంట్రోల్ మైక్రో లైట్ విమానాలు ఎగురవేయడాన్ని నిషేధించారు. ఈ మేరకు మల్కాజ్‌గిరి పోలీసులు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో పౌరులు ఆంక్షలను పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.

## ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయి.. అడ్డదారులు తొక్కొద్దు: యువతకు కొండా సురేఖ సూచన

### వరంగల్‌లో మెగా జాబ్ మేళా నిర్వహించిన ప్రభుత్వం

### యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దన్న కొండా సురేఖ

### ఎన్ని ప్రయత్నాలు విఫలమైనా ఉద్యోగ ప్రయత్నాలు ఆపొద్దన్న కడియం కావ్య



వరంగల్‌లోని కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ, ఎంపీ కడియం కావ్య చేసిన ప్రసంగాలు నిరుద్యోగులకు దిశానిర్దేశం చేశాయి. యువత ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసే మత్తుపదార్థాలకు బానిస కావొద్దని కొండా సురేఖ గట్టిగా హెచ్చరించారు. నేటి తరంలో సామాజిక మార్పులు వేగంగా వస్తున్నాయని, యువత నిబద్ధతతో పనిచేస్తూ తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని సూచించారు. కేవలం ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయని, అడ్డదారులు తొక్కొద్దని ఆమె హితవు పలికారు. ముఖ్యంగా ఉద్యోగ నియామకాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె ఈ సందర్భంగా ఆకాంక్షించారు.నిరుద్యోగ యువతలో ఉండే మానసిక ఒత్తిడిపై ఎంపీ కడియం కావ్య స్పందించారు. యువత ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా ఉండాలని, ప్రతిరోజూ మనలో మనం యుద్ధం చేసుకుంటూ మనల్ని మనం మెరుగుపరుచుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఎన్ని విఫలయత్నాలు ఎదురైనా ఉద్యోగ ప్రయత్నాలను ఆపకూడదని, కష్టపడితేనే జీవితంలో ఉన్నత స్థితికి చేరుకుంటారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. "మనం తప్పు చేయనంత కాలం ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదు" అని మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు నిరుద్యోగుల్లో ధైర్యాన్ని నింపాయి.ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా జరిగిన ఈ మెగా జాబ్ మేళాకు నిరుద్యోగులు భారీగా హాజరయ్యారు. కలెక్టర్ సత్యశారదదేవి, ఎమ్మెల్యే నాగరాజు మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్న ఈ కార్యక్రమం, వరంగల్ ప్రాంత యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో నిర్వహించారు.

# జోరుగా అల్ప్రాజోలం దందా

**మహారాష్ట్ర నుంచి డంపింగ్**

**జిల్లాలోని కల్లు ముస్తేదారులకు సరఫరా**

**" చక్రం తిప్పుతున్న నేతలు.. పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు**

**రోజంతా కష్టపడి వచ్చిన కూలీలు, ఇతర శ్రమ జీవులు సాయంత్రం ఇంటికి వచ్చాక కల్లు తాగుతారు.**

**అలాంటి కల్లును కల్తీ చేసి వ్యాపారం చేస్తున్నారు. ఫలితంగా సామాన్య ప్రజలు రోగాల పాలై ఆస్పత్రుల్లో చికిత్సలు పొందుతుండగా, మరికొందరు మృత్యువాత పడుతున్నారు.**

**అల్ప్రాజోలంతో జిల్లాలో జోరుగా కల్తీ కల్లు దందా సాగుతోంది. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు.**

మన దునియా,ఉమ్మడి నిజామాబాద్ జిల్లా:మే 08 ప్రతినిధి


అవకాశాలు ఉన్నాయి. రైల్వే మార్గం అయితే తనిఖీలు తక్కువగా ఉంటాయి. దీంతో వ్యాపారులు రైళ్లలో మత్తు పదార్థాలను రవాణా చేస్తున్నట్లు సమాచారం. నిజామాబాద్ జిల్లా కేంద్రం అయిన తర్వాత రవాణా కావ్యవస్థ పెరిగింది. రాకపోకలు పెరిగాయి. నేరాలు సైతం పెరిగాయి. ముఖ్యంగా రైల్వే మార్గం ఉండడంతో నేరస్తులు పోలీసులకు చిక్కకుండా రైళ్లలో రాకపోకలు సాగిస్తున్నారు. మహారాష్ట్ర నుంచి నిషేధిత మత్తు పదార్థాలను ట్రైన్లలో తీసుకు వస్తున్నారు..

పక్క రాష్ట్రం నుంచి..

కామారెడ్డికి అతి దగ్గరగా ఉన్న రాష్ట్రం మహారాష్ట్ర. ఆ రాష్ట్రంలోని నాగ్ పూర్, నాందేడ్, కర్ణాటక నుంచి సైతం నిషేధిత మత్తు పదార్థాల రవాణా సాగుతుందని తెలు స్తోంది. రోడ్డు మార్గం ద్వారా ఈ ప్రాంతాల నుంచి రాక పోకలకు ఎక్కువ సమయం పట్టడం, రవాణా ఖర్చులు కూడా ఎక్కువ కావడం ఎక్కడికక్కడ చెక్ పోస్టులు. పోలీ సుల తనిఖీలతో రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడే

భారీగా లాభాలు

మహారాష్ట్ర, నాగ్పూర్, దెగ్లూర్, కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి సేకరిస్తున్న అల్ప్రాజోలంను జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ వద్ద ఎవరికీ అనుమానం రాకుండా సేకరి స్తున్నారు. అనంతరం ఇక్కడి నుంచి జిల్లాలోని కల్లు ముత్తేదారులకు సరఫరా చేస్తున్నట్టు సమాచారం. గ్రాము అల్ట్రాజోలం విలువ రూ.వేలల్లో ఉంటుంది. ఇతర రాష్ట్రాల్లో తక్కువ ధరకు దీనికి తీసుకొచ్చి కొందరు ఇక్కడ భారీ రేట్లకు విక్రయిస్తూ దందా చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏరులై పారుతుంది. ధర్పల్లి, మోపాల్ , ఆర్మూర్ , బోధన్, నవిపేట్ , కామారెడ్డి , జిల్లా కమ్మర్పల్లి మోర్తాడ్ , జక్రాన్ పల్లి, వర్ని మండలంలోని గ్రామాలు. వారి టార్గెట్. దీంతో కల్లు తయారు చేస్తున్నారు.



నిషేధిత పదార్థాలను కల్లు డిపోలలో నిల్వ ఉంచి దానితోనే కల్లు తయారు చేస్తున్నారు. కల్తీకల్లు తాగి పలువురు అనారోగ్యానికి గురై ఆస్పత్రుల

నాయకుల హస్తం

అల్ట్రాజోలం దందాపై ఉక్కుపాదం మోపాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదన్న ఆరోపణలున్నాయి. అధికారులు ఎవరినైనా పట్టుకుని కేసులు నమోదు చేసే అవకాశం ఉన్నట్టుగా అనుమానం వస్తే ముఖ్య నేతల ద్వారా కేసులు కాకుండా ప్రయత్నాలు చేసినట్టుగా తెలుస్తోంది. ఈ దందాలో పలువురు మండల నాయకుల హస్తం ఉన్నట్టుగా ఆరోపణలు వినిపిస్తు న్నాయి. వారిపై చర్యలకు అధికారులు వెనుకంజ వేస్తున్నట్టు సమాచారం.

కేసులు నమోదు చేస్తున్నాం

జిల్లాలో అల్ట్రాజోలం సరఫరా పై నిఘా పెడు తున్నాం. పక్కా సమాచారంతో దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నాం. జిల్లాలో ఈ సంవత్సరం 12 కేసులు నమోదు చేసి 23 మందిని అరెస్ట్ చేశాం. 11 కిలోల అల్ట్రాజోలం, 8 వాహనాలను సీజ్ చేశాం. దానిని సరఫరా చేస్తే కఠిన చర్యలు తప్పవు.


–హన్మంత్ రావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్

## ప్రభుత్వ ఏర్పాటులో జాప్యం వద్దు... రాజ్యాంగబద్ధంగా నడుచుకోండి: గవర్నర్‌కు స్టాలిన్ సూచన

ఏర్పాటు ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ఫలితాలు వెలువడి, పాత శాసనసభ కూడా రద్దయిన ప్రస్తుత తరుణంలో ప్రభుత్వ ఏర్పాటులో జాప్యం చేయడం తగదని ఆయన హితవు పలికారు.ఈ మేరకు స్టాలిన్ ఒక ప్రకటన విడుదల చేశారు. "తమిళనాడు శాసనసభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఎన్నికైన ఎమ్మెల్యేల జాబితాను ఎన్నికల సంఘం అధికారికంగా విడుదల చేసింది. దీనికి తోడు, పాత శాసనసభను రద్దు చేస్తూ గౌరవనీయ గవర్నర్ గారు ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారు" అని ఆయన గుర్తుచేశారు."ఈ పరిస్థితుల్లో రాష్ట్ర సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు, ఎన్నికైన ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేసేందుకు కొత్త ప్రభుత్వం ఏర్పడటం అత్యవసరం. ఇది కేవలం కాలం యొక్క ఆవశ్యకత మాత్రమే కాదు, ప్రజాస్వామ్యంలో ఒక ముఖ్యమైన విధి" అని స్టాలిన్ తన ప్రకటనలో పేర్కొన్నారు.అందువల్ల, ప్రభుత్వ ఏర్పాటులో ఎలాంటి ఆలస్యం జరగకుండా, రాజ్యాంగం ప్రకారం కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలను గవర్నర్ వెంటనే తీసుకోవాలని డీఎంకే తరఫున తాను కోరుతున్నట్లు స్టాలిన్ స్పష్టం చేశారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం కొడంగల్ ప్రతిష్ఠను మరింత పెంచుతుంది: రేవంత్ రెడ్డి

వెంకటేశ్వరస్వామి (కొడంగల్ బాలాజీ) ఆలయ పునర్నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా యాగంలో పాల్గొన్నారు.ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా కొడంగల్ బాలాజీ ఆలయ పునర్నిర్మాణంతో పాటు కొడంగల్‌లో 430 పడకల ఆసుపత్రి నిర్మాణం, దౌలతాబాద్ శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం, కోస్గి శ్రీ వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా గ్రూపులు పక్కనపెట్టి అందరం కలిసికట్టుగా పనిచేస్తే కొడంగల్ శాసనసభ నియోజకవర్గాన్ని రాష్ట్రానికే కాకుండా దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దగలుగుతామని అన్నారు.ప్రతి గ్రామంలో చిన్న సమస్యలు, బేదాభిప్రాయాలు ఉంటాయని, అవన్నీ పక్కన పెట్టి అందరూ కలిసి కట్టుగా ఉండాలని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ పేదల తిరుపతిగా ఈ దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని చాలామంది నాయకులు కలలు కన్నారని అన్నారు. కానీ వివిధ కారణాల చేత పలుమార్లు వాయిదాపడుతూ వచ్చిందని వ్యాఖ్యానించారు.నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేసుకోవాలన్న సంకల్పంతో తలపెట్టిన పనులు 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆనాడు చదువుకోవడానికి కొడంగల్ వాసులు ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు అందరూ కొడంగల్ వచ్చేలా అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరిగేలా సర్పంచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు చురుగ్గా పనిచేయాలని అన్నారు.కృష్ణా-వికారాబాద్ రైల్వే లైన్‌కు కూడా సూత్రప్రాయంగా అనుమతులు తెచ్చుకున్నామని అన్నారు. ఇక్కడ అపారమైన సున్నపురాయి ఉందని తెలిపారు. టేకులగోడు ప్రాంతంలో పెద్ద ఎత్తున సిమెంట్ పరిశ్రమకు అన్ని అనుమతులు ఇచ్చామని అన్నారు. రాబోయే ఆరేళ్లలో సిమెంట్ పరిశ్రమ నిర్మాణం జరిగితే స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని అన్నారు. పెద్ద ఇండస్ట్రియల్ పార్కును లగచర్ల దగ్గర నిర్మిస్తున్నట్టు చెప్పారు. కోస్గి నుంచి నేరుగా అంతర్జాతీయ విమానాశ్రయం వరకు 300 అడుగుల రోడ్డు వేస్తున్నట్లు చెప్పారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# తెలంగాణలో బీసీ కులాల పేర్లు మార్పు.. కొత్త పేర్లు ఇవే!

**మన దునియా,హైదరాబాద్:మే 08**

తెలంగాణలోని వెనుకబడిన తరగతుల (బీసీ) చిరకాల వాంఛను నెరవేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఒక కీలకమైన సామాజిక సంస్కరణకు శ్రీకారం చుట్టింది. సమాజంలో కించపరిచే విధంగా ఉన్న కొన్ని కులాల పేర్లను తొలగించి, వాటి స్థానంలో గౌరవప్రదమైన పేర్లను చేరుస్తూ రాష్ట్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. బీసీ కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఆయా వర్గాల ఆత్మగౌరవం పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మార్పులు తక్షణమే రాష్ట్ర గెజిట్ ద్వారా అధికారిక రికార్డుల్లోకి రానున్నాయి.

బీసీ గ్రూప్-ఏలో విప్లవాత్మక మార్పులు ప్రభుత్వం చేపట్టిన ఈ మార్పుల్లో బీసీ గ్రూప్-ఏ విభాగంలో అత్యధిక మార్పులు జరిగాయి. ముఖ్యంగా వినడానికి అసభ్యకరంగా ఉన్న పదాలను రికార్డుల నుంచి పూర్తిగా తొలగించారు.

దొమ్మర: ఈ పేరును తొలగించి 'గడ వంశీయ'గా మార్చారు.

పిచ్చకుంట్ల: ఇకపై ఈ కులస్తులను 'వంశ రాజ్'గా వ్యవహరిస్తారు.


బుడబుక్కల: వీరికి 'శివ క్షత్రియ' అనే గౌరవప్రదమైన పదాన్ని జోడించారు.

వీరభద్రియ: వీరి కోరిక మేరకు 'వీరముష్టి, నెట్టి కోటల' అనే పదాలను పర్యాయపదాలుగా చేర్చారు.

వన్నార్:బి ఈ పదాన్ని తొలగించి, రజక/చాకలి వర్గాల కోసం 'ధోబీ' అనే పదాన్ని ఖరారు చేశారు.

గ్రూప్-డిలో 'శూద్ర' పదం తొలగింపు

బీసీ గ్రూప్-డి విభాగంలో కూడా ప్రభుత్వం సామాజిక స్పృహతో పలు




మార్పులు చేసింది. ఎప్పటి నుంచో వివాదాస్పదంగా ఉన్న 'శూద్ర కులం' అనే పదాన్ని అధికారిక రికార్డుల నుంచి పూర్తిగా తొలగించారు. ఆ స్థానంలో 'తమ్మలి (బ్రాహ్మణేతర)'గా పేరు మారుస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీనివల్ల ఆ వర్గానికి స్పష్టమైన సామాజిక గుర్తింపు లభిస్తుంది. అలాగే వరుస సంఖ్య 5లో ఉన్న 'మేర', 'చిప్పోలు' కులాలకు అదనంగా 'మేరు' అనే పదాన్ని చేర్చారు.

విద్యార్థులు, ఉద్యోగార్థులకు మేలు

ఈ నిర్ణయం వల్ల భవిష్యత్తులో విద్యార్థులు, ఉద్యోగార్థులు తమ కుల ధ్రువీకరణ పత్రాల్లో గౌరవప్రదమైన పేర్లను పొందే అవకాశం కలుగుతుంది. సమాజంలో పిలిచేటప్పుడు కలిగే ఇబ్బందులను తొలగించి, ఆయా వర్గాల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపడమే ఈ సంస్కరణ ముఖ్య ఉద్దేశమని బీసీ కమిషన్ వెల్లడించింది. కులాల పేర్ల మార్పుపై హర్షం వ్యక్తం చేస్తున్న బీసీ సంఘాలు, ఇది తమ సామాజిక హోదాను పెంచుతుందని అభిప్రాయపడుతున్నాయి.

# బెల్ట్ షాపుల రహిత గ్రామంగా కమలాపూర్





**నిర్వాహకులు సహకరించాలి , విజ్ఞప్తి సర్పంచ్ పబ్బు సతీష్**

**గ్రామ పంచాయతీ నిర్ణయానికి బెల్ట్ షాపులు నిర్వకుల పూర్తి మద్దతు**

**మన దునియా ప్రతినిధి కమలాపూర్**

కమలాపూర్‌ను బెల్ట్ షాపుల రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం కఠిన నిర్ణయం తీసుకుంది. ఈ నెల 15వ తేదీ నుంచి గ్రామంలో బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధిస్తూ ఇప్పటికే తీర్మానం చేసిన నేపథ్యంలో శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో బెల్ట్ షాప్ నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ సమయపాలన లేకుండా విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరగడం వల్ల గ్రామంలో అనేక అనర్థాలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. అధిక ధరలకు మద్యం విక్రయాలు జరగడంతో పాటు రోడ్డు ప్రమాదాలు, నేరాలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామపంచాయతీ పాలకవర్గం బెల్ట్ షాపుల నిషేధానికి నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ నెల 15 నుంచి గ్రామంలో బెల్ట్ షాపుల నిషేధం పూర్తిస్థాయిలో అమలులోకి వస్తుందని, ఆ తర్వాత ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయిస్తే రూ. 10 వేల జరిమానా విధిస్తామని హెచ్చరించారు. బెల్ట్ షాపులను పట్టించిన వారికి రూ. 2 వేల బహుమతి అందజేస్తామని వెల్లడించారు. గ్రామంలో శాంతిభద్రతలు, ప్రజల ఆరోగ్యం దృష్ట్యా




గ్రామపంచాయతీ తీసుకున్న నిర్ణయానికి బెల్ట్ షాప్ నిర్వాహకులు, ఆప్కారి అధికారులు, పోలీసులు, గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. బెల్ట్ షాపులు మూసివేసే నిర్వాహకులకు ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందేలా కృషి చేస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పుల్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామపంచాయతీ తీసుకున్న నిర్ణయానికి పలువురు బెల్ట్ షాప్ నిర్వాహకులు మద్దతు ప్రకటించారు. పచ్చిమట్ల సదానందం అనే నిర్వాహకుడు స్వచ్ఛందంగా తన బెల్ట్ షాప్‌ను మూసివేస్తున్నట్లు గ్రామపంచాయతీకి లిఖితపూర్వకంగా తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు ఆయనను అభినందించారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 9 నుంచి ఈ ఏపీ సెట్ పరీక్షలు!

**మన దునియా,హైదరాబాద్:మే 08**



తెలంగాణ ఈ ఏపీ సెట్ -2026 ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలకు జేఎన్టీయూ హెచ్,అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది,మే 9 నుంచి 11వ తేదీ వరకు ఇంజినీరింగ్ స్ట్రీమ్ పరీక్షలు మొత్తం 125 పరీక్ష కేంద్రాల్లో జరగనున్నాయి. ఈ పరీక్షలు కూడా రోజుకు రెండు సెషన్ల లో జరగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ ఒక సెషన్, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు మరో సెషన్ ఉంటుంది. ఉదయం సెషన్‌లో 7.30 గంటలకు, సాయంత్రం సెషన్‌లో మధ్యాహ్నం 1.30 గంటలకే పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకోవల్సి ఉంటుంది. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతించరు.ఇప్పటికే అభ్యర్థులకు హాల్ టికెట్లను కూడా జారీ చేశారు. ఈఏపీసెట్ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,01,194 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఇంజనీరింగ్ స్ట్రీమ్‌కు 2,10,308 మంది, అగ్రికల్చర్, ఫార్మసీకి 90,569 మంది దర ఖాస్తు చేసుకున్నారు. శనివారం నుంచి మొదలయ్యే ఇంజనీ రింగ్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన ట్టు సెట్ కన్వీనర్ డా" కె విజయకుమార్ రెడ్డి తెలిపారు.

# ప్రియుడి కోసం రూ.12 లక్షల సుపారీ.. భర్త హత్యకు భార్యే మాస్టర్ ప్లాన్!

**మన దునియా,ఏలూరు జిల్లా:మే 08**





ఏలూరు జిల్లాలో సంచలనం సృష్టించిన సులేమాన్ రాజు హత్య కేసును పోలీసులు ఛేదించారు. గత నెల 17న హత్యకు గురైన వడ్లమాను గ్రామానికి చెందిన సులేమాన్ రాజు కేసులో భార్యే ప్రధాన నిందితురాలిగా తేలడం స్థానికంగా కలకలం రేపుతోంది. పోలీసుల వివరాల ప్రకారం.. వడ్లమాను సచివాలయంలో పనిచేస్తున్న వెంకన్నబాబుతో సులేమాన్ రాజు భార్య దుర్గామణి అక్రమ సంబంధం కొనసాగిస్తోంది. ఈ విషయం తెలుసుకున్న సులేమాన్ రాజు తరచూ భార్యను ప్రశ్నిస్తూ వేధించడంతో, అతడిని అడ్డు తొలగించాలనే కుట్ర పన్నినట్లు దర్యాప్తులో వెల్లడైంది.ప్రియుడితో కలిసి భర్త హత్యకు రూ. 12 లక్షల సుపారీ ఇచ్చిన దుర్గామణి, పక్కా ప్రణాళికతో హత్య చేయించినట్లు పోలీసులు తెలిపారు. సెల్‌ఫోన్ ఛార్జింగ్ కేబుల్‌తో సులేమాన్ రాజును గొంతు నులిమి హత్య చేసి, అనంతరం మృతదేహాన్ని ఉప్పులూరు రైవస్ కాలువలో పడేసినట్లు గుర్తించారు.కేసుపై అనుమానం రావడంతో పోలీసులు లోతుగా విచారణ చేపట్టగా, కాల్ డేటా, సాంకేతిక ఆధారాలు, నిందితుల కదలికల ఆధారంగా అసలు నిజాలు బయటపడ్డాయి. ఈ కేసులో ప్రమేయం ఉన్న పలువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, వారి వద్ద నుంచి కారు, సెల్‌ఫోన్లు, నగదు, ఛార్జింగ్ కేబుల్ స్వాధీనం చేసుకున్నారు.భార్యే ప్రియుడి కోసం భర్తను హత్య చేయించిన ఘటన ఏలూరులో తీవ్ర సంచలనంగా మారింది. పోలీసులు కేసును మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

# ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి.

**ఖానాపూర్ ఆర్సి మన దునియా ప్రతినిధి మే; 08.**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం, పొనకల్ గ్రామ ఐకెపి సెంటర్ ను ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. కామ్రేడ్ కొండగుర్ల లింగన్న రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పరిశీలన అనంతరం మాట్లాడుతూ, ధాన్యం సేకరణ పై ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలకు, క్షేత్రస్థాయిలోని పరిస్థితులకు, పొంతనే లేదని పంట అమ్ముకోవడం కోసం అన్నదాతలు హరిగోశ పడుతున్నారన్నారు.ఒక భస్తా తూకం 40 కేజీ లు వేయాలి, కానీ 421/2 నుండి 43 కేజీల తూకం వేసి రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. మార్కెట్ యార్డుల్లో కుప్పగా ధాన్యరాశులు పోస్తే, అకాల వర్షాలు, వడగండ్ల వానలతో పంట నష్టం తీవ్రంగా ఉంటుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన తరువాత ఏ నష్టం జరిగినా ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అని తేల్చి చెప్పారు. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి ఉంటే , నిరసిస్తూ రాష్ట్రంలోని కలెక్టరేట్ల ఎదుట ధర్నా కార్యక్రమాలు చేస్తామని డిమాండ్ చేశారు.కామ్రేడ్ కనికరపు అశోక్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో కనీస సౌకర్యాలు లేవని, రైతుల సౌకర్యార్థం తాగునీరు, తార్పాలిన్లు, టెంట్లు, టాయిలెట్లు మరియు గోనె సంచులు, సుతిలిదారం కూడా ఏర్పాట్లు చేయలేదని తెలిపారు. దుర్గయ్య అనే రైతు 30 రోజుల క్రితం ధాన్యాన్ని సెంటర్ కు తీసుకొచ్చారు. కానీ ఇప్పటివరకు కాంట వేయకపోవడం,వర్షంతో పంట దెబ్బతింటుందని బాధపడుతున్నారని అన్నాడు. కావున ప్రభుత్వ అధికారులు అన్ని సౌకర్యాలతో రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిఐటియు నాయకులు కూకటికారు బుచ్చయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి దుర్గం దుర్గ ప్రసాద్, టి ఏ జి ఎస్ నాయకులు ఎస్కే అబ్దుల్లా, రైతులు శ్రీ కొమురయ్య,కల్లడ లింగన్న తదితరులు పాల్గొన్నారు.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# ఈనెల 10న చలో పరేడ్ గ్రౌండ్ మోడీ భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

**మన దునియా, వాజేడు ,మే8**



ఈరోజు వెంకటాపురం మండలంలోని భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్ రేపు పదో తారీకున జరగబోయే బహిరంగ సభను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 10 న సికింద్రాబాద్ భారతీయ జనతా పార్టీ బహిరంగ సభ అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు యువకులు ఇచ్చారు అలాగే తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడిన మాటలు వేనకు తీసుకోవాలి. జైశ్రీరామ్ అంటే డబ్బులు వస్తాయా అని చెప్పిన వ్యాఖ్యలు కించపరిచే విధంగా ఉన్నాయని మండి పడ్డారు దేవాదాయ శాఖ మంత్రి హిందువుల మనోభావాలను దెబ్బతీసే హిందూ సమా జాన్ని కించపరిచే విధంగా ఉన్నాయని అభి ప్రాయ పడ్డారు దేవాదాయ శాఖ మంత్రిగా ఉండి హిందువులను మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడడం అత్యంత బాధాకరమని ఇటువంటి వ్యాఖ్యలను చేసిన మంత్రి కొండ సురేఖ హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని మహిళలు 33 చేత రిజర్వేషన్ నారి శక్తి వర్ధన్ ప్రబిల్లును తీసుకోవడంతో దేశ వ్యాప్తంగా బిజెపికి మద్దతుగా నిలుస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో

# చెరుకూరు నుండి ధర్మవరం ఆర్ అండ్ బి రోడ్డును విస్తరణ

**పనులువెంటనే ప్రారంభించాలి డివై ఎఫ్ఐ ములుగు జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు డిమాండ్ చేస్తున్నారు**

**మన దునియా వాజేడు మే 8**




డివైఎఫ్ఐ ములుగు జిల్లా కమిటీ సమావేశం చెరుకూరు నుండి ధర్మారం ఆర్ అండ్ బి రోడ్డు పూర్తిగా గుంతల మయంగా ఉండి సింగిల్ రోడ్డు కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురవుతూ ప్రమాదాలకు దారితీస్తుంది అని కొన్ని సమయంలో ఎటువంటి పరిస్థితులు ఇట్టి రోడ్డుని ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులు కు మరి కొన్ని సందర్భాలలోగురవుతున్నారు 108 వాహనానికి కూడా దారి లేనటువంటి పరిస్థితుల్లో ఉన్నాయి ఇట్టి రోడ్డును ప్రభుత్వం అంటే నిర్మాణం ప్రారంభించి ప్రయాణికులకు ఇబ్బందులు తొలగించాలని విజ్ఞప్తి చేశారు దీనికి ఫారెస్టిపార్ట్మెంట్ వాళ్ళ అనుమతులు కావాలని కారణంతో రోడ్డు నిర్మాణం పనులు కాలయాపన చేస్తున్నారు ఒకానొక సందర్భంలో మంత్రి సీతక్క గారు వాయిస్ డిపార్ట్మెంట్ రెండు కోట్ల రూపాయలు చెల్లించిన తర్వాత కుదురుతుందని తెలియజేశారు కానీఇదే రోడ్డు గుండా కొన్ని కోట్ల రూపాయలు ఇసుక కోరీలునడిచి ఇటు రాష్ట్రం అటు కేంద్ర ప్రభుత్వాలకు నిధులువచ్చాయి కాబట్టి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారికి చెల్లించే డబ్బును ప్రభుత్వాలే చెల్లించి నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని ములుగు జిల్లా డివైఎఫ్ఐ అధ్యక్షులు కాల్వ రవీందర్ మరియు కార్యదర్శిలు బలుసు పార్టీ నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రజలందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వం దిగచ్చేలా చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి లాజర్ నాగేంద్రబాబు యువకులు పాల్గొన్నారు

# కరీంనగర్ ఘటనపై డీజీపీకి బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు

**మన దునియా,హైదరాబాద్:మే 08**




రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యలపై డీజీపీకి బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. కరీంనగర్‌లో నిన్న(గురువారం) మాజీ మంత్రి గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంతో పాటు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వాహనంపై బీజేపీ కార్యకర్తలు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ అంశంపై డీజీపీకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ నేతలపై దాడులను అరికట్టాలని, శాంతిభద్రతలను కాపాడాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.బండి సంజయ్, ముఖ్యమంత్రి చీకటి ఒప్పందాలు.. వ్యాపారాలు అందరికి తెలుసని ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్‌కు అహకారం పెరిగిందన్నారు. 'మీ భాషపై మీ భాషలో చెబితే దాడులు చేస్తారా. కౌశిక్ రెడ్డి ఏమి తప్పు మాట్లాడారో చెప్పాలి. వచ్చేది మా ప్రభుత్వం. అప్పుడు బండి సంజయ్ గుజరాత్ వెళ్లి దాక్కోవాలి. అన్ని ఆధారాలను డీజీపీకి ఇచ్చాం. రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతాం' అని వివేకానంద గౌడ్ హెచ్చరించారు.

శాంతిభద్రతలు దిగజారిపోయాయి: పల్లా రాజేశ్వర్ రెడ్డి

తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారిపోయాయని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. వెనుకబడిన రాష్ట్రాలలో ఏ విధంగా ఉన్నదో అదే తెలంగాణలో ఉందన్నారు. నచ్చని రాజకీయ పార్టీల నేతల కార్యాలయాలు, ఇళ్లపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. కరీంనగర్‌లో పోలీసుల చేతగానితనాన్ని డీజీపీకి వివరించినట్లు తెలిపారు. నిన్ను కౌశిక్ రెడ్డిని చంపాలని వచ్చారన్నారు. బండి సంజయ్ రెచ్చగొడితేనే కార్యకర్తలు వచ్చారని.. ఆయనపై కేసు నమోదు చేయాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు..

# మాజీ డీజీపీ భార్య దారుణ హత్య?

**మన దునియా,హైదరాబాద్:మే 08**

హైదరాబాద్ నగరం నడిఒడ్డున్న ఉన్న జూబ్లీహిల్స్ శుక్రవారం తెల్లవారు జామున దారుణ ఘటన వెలుగు చూసింది. ఐఏఎస్ ఐపీఎస్ క్వార్టర్స్‌లో మాజీ ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రాయ్ భార్య సునంద,తన నివాసంలోనే దారుణ హత్యకు గురయ్యారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సమాచారంతో ఘట నా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదే హాన్ని స్వాధీనం చేసు కొని పోస్ట్‌మార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలిం చారు. ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.క్లూస్ టీమ్ సహాయం లో ఘటనా స్థలంలోని వేలిముద్రల సేకరిస్తు న్నారు. అయితే ఈ దారుణానికి,పాల్పడింది,నేపాలి గ్యాంగ్ అని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినట్లు సైబరాబాద్ సీపీ సజ్జనార్, మీడియాకు వెల్లడించారు.ఇంట్లో పని మనిషి కల్పన అనే నేపాల్‌కు చెందిన మహిళ గత 8 నెలలు గా ఇంట్లో పని చేస్తుం దని.. ఆమె పథకం ప్రకారంమరి కొందరితో కలిసి సునందను హత్య చేసినట్టు పోలీ సులు గుర్తించారు.సునంధ ఇంట్లో ఒం టరిగా ఉన్న సమయం చూసి కల్పన తమ గ్యాంగ్‌కు సమాచారం ఇచ్చిందని.. దీంతో అక్కడికి చేరుకున్న నలుగురి వ్యక్తులతో కలిసి సునందను హత్య చేశారని.. అనంతరం ఇంట్లో ఉన్న నగదు, బంగారం తీసుకొని అక్కడి నుంచి



పారిపోయారని పోలీసులు ప్రాథమికం గా నిర్ధారణకు వచ్చా రు. నిందితులను త్వ రగా పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

# అధికారుల 'బిల్లుల' వేట.. కూలీల ప్రాణాలతో ఆట!







**రికార్డుల్లో 'టెంట్లు-నీళ్లు' జాతర.. క్షేత్రస్థాయిలో అన్నీ 'సున్నా' - మోపాల్ మండలంలో ఉపాధి నిధులు స్వాహా? అధికారుల పరిరక్షణ కరువు**

**మన దునియా,ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా మోపాల్,మే 08:ప్రతినిధి**

బయట ఎండలు నిప్పులు చెరుగుతున్నాయి.. ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలు దాటుతున్నాయి. నిప్పుల కొలిమిలా మారిన వాతావరణంలో ఉపాధి హామీ కూలీలు పొట్టకూటి కోసం ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని శ్రమిస్తున్నారు. అయితే, వారికి అండగా ఉండాల్సిన యంత్రాంగం మాత్రం 'అవినీతి' ఏసీ గదుల్లో సేదతీరుతూ, అబద్ధపు బిల్లులతో ప్రభుత్వ సొమ్మును కాజేస్తోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాగితాల మాయ 21 పంచాయతీల్లో టెంట్లు, వాటర్ బాటిళ్లు, మెడికల్ కిట్లు ఇచ్చినట్లు రికార్డుల్లో చూపిస్తూ నిధులు డ్రా.పని ప్రదేశాల్లో ఒక్క టెంట్ లేదు.. చుక్క నీరు లేదు.. ఎండకు ఎండుతున్న కూలీల బతుకులు.సొంత బాటిళ్లే శరణ్యం: ఇంటి నుండి తెచ్చుకున్న నీళ్లే దిక్కు.. అవి కూడా వేడెక్కి తాగలేని పరిస్థితి.వైద్యం సున్నా:వడదెబ్బ తగిలి పడిపోతే కనీసం ఓఆర్ఎస్ ప్యాకెట్ ఇచ్చే నాథుడే లేదు.

నిధులు ఎక్కడికి వెళ్తున్నాయి?

ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేసవిలో కూలీల కోసం టెంట్లు, చల్లని మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు ప్రథమ చికిత్స కిట్లు ఏర్పాటు చేయాలి. దీనికోసం ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోంది. మోపాల్ మండలంలోని అధికారులు మాత్రం ఈ సౌకర్యాలన్నీ సక్రమంగా చేస్తున్నట్లు బిల్లులు చూపిస్తున్నారు. కానీ, క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే ఒక్క పని ప్రదేశంలో కూడా టెంట్లు కనిపించడం లేదు. "రికార్డుల్లో ఉన్న టెంట్లు, నీళ్ల బాటిళ్లు ఎక్కడికి పోయాయి? ఆ నిధులు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయి?" అని కూలీలు సూటిగా ప్రశ్నిస్తున్నారు.

ఏసీ రూముల్లో అధికారులు.. అగ్నిగుండంలో కూలీలు!

మండలంలో ఎండ తీవ్రతకు ఇప్పటికే మరణాలు సంభవిస్తున్నా అధికారుల్లో చలనం లేదు. కూలీలు 46 డిగ్రీల ఎండలో అల్లాడిపోతుంటే, క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాల్సిన అధికారులు మాత్రం ఏసీ రూముల్లో కాలం వెళ్లదీస్తున్నారు. కనీసం వాటర్ సదుపాయం కూడా కల్పించకపోవడం అధికారుల బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట అని స్థానికులు మండిపడుతున్నారు. ఎవరైనా స్పృహ తప్పి పడిపోతే ప్రాణాలు కాపాడే ప్రథమ చికిత్స కిట్లు కూడా అందుబాటులో లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది.

కలెక్టర్ గారు స్పందించాలి – విచారణకు డిమాండ్!

అధికారులు ఏసీ రూముల్లో ఉంటూ అన్నీ బాగున్నాయని బుకాయిస్తున్నారని, ఈ 21, కంజర, కులస్పూర్ , నర్సంపల్లి, ముదక్ పల్లి, మంచిప్ప, బైరాపూర్ ఎల్లమ్మ కుంట, సిర్పూర్, తాడేం, చిన్నాపూర్, న్యాల్కల్, అమ్రాబాద్, గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల పరిస్థితి ధనీయంగా మారింది. బార్సి,పంచాయతీల్లో జరిగిన నిధుల వినియోగంపై సమగ్ర విచారణ జరపాలని మండల ప్రజలు కోరుతున్నారు.కలెక్టర్ మేడం జర దేకో పని ప్రదేశాల్లో కనీసం నీడ కూడా లేని దుస్థితిని గమనించండి.బిల్లుల గుట్టు రట్టు చేయండి: సౌకర్యాల పేరుతో డ్రా చేసిన నిధులపై ఆడిట్ నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోండని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వీడి, తమ ప్రాణాలకు రక్షణ కల్పించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని ఉపాధి హామీ కూలీలు హెచ్చరిస్తున్నారు.

# ప్రధాని మోదీ పర్యటనతో తెలంగాణలో బీజేపీ మరింత బలోపేతం: కిషన్ రెడ్డి

**మన దునియా,హైదరాబాద్:మే 08**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి మరోసారి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అందించిన సహకారంపై వీరిద్దరికి అవగాహన లేనట్లు ఉందన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ పన్నెండు ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ రాష్ట్రానికి అందించిన సహకారంపై తాము ఎప్పుడు చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు.హైదరాబాద్‌లో ప్రధాని మోదీ సభ తరువాత తెలంగాణలో మరింత బలోపేతం అవుతామని కేంద్ర మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమం కాదన్నారు. ఇది అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశమని ఆయన పేర్కొన్నారు. రూ. 9 వేల కోట్ల అభివృద్ధి పనులకు మోదీ నేరుగా తెలంగాణలో శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల కంటే ముందే ప్రధాని మోదీ తెలంగాణ పర్యటన ఖరారు అయిందని చెప్పారు. తమిళనాడులో రాజ్యాంగ బద్ధంగా ఏ ప్రభుత్వం అయినా ఏర్పాటు చేయవచ్చునన్నారు..



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం
మే । శనివారం । 9 । 2026



# గంగపుత్రుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది





**జిల్లాస్థాయి మత్స్య ప్రగతి ప్రణాళిక సమావేశంలో ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి**

**మత్స్యకారుల కుటుంబాలకు బీమా సౌకర్యం**

**మత్స్యకారుల వృత్తి నిమిత్తం రాయితీ పై పరికరాలు**

**నిజామాబాద్ జిల్లాలోనే చేప పిల్లల పెంపకం చేసేలా చర్యలు**

**ందరికీ ఆమోదయోగ్యంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా**

**మన దునియా,నిజామాబాద్ జిల్లా:మే08 ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణలో భాగంగా రైతు వారోత్సవాల నేపథ్యంలో నిజామాబాద్ జిల్లాస్థాయి మత్స్య శాఖ ప్రగతి ఒప్రణాళిక సమావేశాన్ని శుక్రవారం నగరంలోని స్థానిక రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించారు. కార్యక్రమ ముఖ్య అతిథిగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు వారి శాఖ ద్వారా మత్స్యకారుల కోసం చేపట్టిన ప్రగతి నివేదికను చదివి వినిపించారు. అంతకుముందు కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేను పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన తెలంగాణ రాష్ట్ర గీతాలాపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. మత్స్యకారుల సంఘం ప్రతినిధులు పలు అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మత్స్యకారులకు బీమా సౌకర్యం, రాయితీ పై వాహనాలు, సంఘ భవనంతో పాటు జిల్లాకు గంగపుత్ర సంఘం కార్పొరేషన్ చైర్మన్ ను కేటాయించాలని ఎమ్మెల్యేకు విన్నవించగా తప్పకుండా వాటికి అనుగుణంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి మాట్లాడుతూ... మత్స్యకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మత్స్యకారులకు అనువుగా జిల్లాలో పుష్కలంగా జల వనరులు, చెరువులు ఉన్నాయని ఇక్కడి నుండే చేప పిల్లల పెంపకం చేపట్టాలే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కృషి చేస్తామని పేర్కొన్నారు. మత్స్యకారులకే కాకుండా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కింద రూ. 5 లక్షలు ప్రమాదవశాత్తు చనిపోతే అందజేయడం జరుగుతుందని అందుకు సంబంధించి ఈ ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ కూడా కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. మత్స్యకారులకు పింఛన్ అందించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. అదేవిధంగా అర్సపల్లి లో మత్స్యకారుల కోసం కేటాయించిన భూమి గతంలో కబ్జాకు గురైందని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక దానిని కాపాడటం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆ భూమిని కాపాడే విధంగా జిల్లా అధికారుల చొరవ తో ప్రహరీ నిర్మాణం చేపట్టడం తో పాటు సంఘ భవన నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఉమారాణి,మాజీ ఐడీసీఎంఎస్ చైర్మన్ సాయరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఫిషరీస్ అధ్యక్షులు శ్రీనివాస్, సర్పంచ్ ఫోరం జిల్లా అధ్యక్షులు మునిపల్లి సాయి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమ్మాజి నరేష్, కిరణ్, డివిజన్ నంబర్ 1 కార్పొరేటర్ అగ్గు భోజన్న,ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ డీజీ సతీమణి తనూజ హత్య కేసు..

**సంచలన విషయాలు వెల్లడించిన సీపీ సజ్జనార్**

**మన దునియా,జూబ్లీహిల్స్ ప్రశాసన్ నగర్:మే 08**



జూబ్లీహిల్స్‌లోని ప్రశాసన్ నగర్‌లో రిటైర్డ్ డీజీ వినయ్ రంజన్ రాయ్ సతీమణి తనూజ (55) హత్యకు గురయ్యారు. ఈ హత్యకు సంబంధించిన వివరాలపై హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. రిటైర్డ్ డీజీ సతీమణి తనూజ హత్య గావింపబడిందని తమకు మొదటగా సమాచారం వచ్చిందని తెలిపారు. రిటైర్డ్ డీజీ భార్య తనూజను నిన్న (గురువారం) రాత్రి రెండు గంటలకు దుండగులు హత్య చేశారని చెప్పుకొచ్చారు. నేపాలి గ్యాంగ్ పనిగా ప్రాథమికంగా తాము ఒక అంచనాకు వచ్చామని అన్నారు. కొన్ని క్లూస్ లభించాయని.. ఆ క్లూస్ ఆధారంగా ఈ కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. నేపాలి పనివాళ్లపై అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**పనిమనిషి కల్పన ఈ హత్య చేసింది..**

నేపాలి పని మనుషులు ఇంట్లో ఎవరూ లేనప్పుడు నేరాలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. నిన్న (గురువారం) రాత్రి రిటైర్డ్ డీజీ ఇంట్లో ఎవరు లేనప్పుడు పనిమనిషి కల్పన అనే మహిళ మరికొందరితో కలిసి ఈ క్రైమ్ చేసిందని తెలిపారు. నిందితులు వెనుకాల గేటు నుంచి ఇంట్లోకి ప్రవేశించారని పేర్కొన్నారు. ఈ ఘటన సమయంలో పిల్లలు ఇద్దరు పై ఫ్లోర్‌లో ఉన్నారని.. తనూజ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్నారని వెల్లడించారు. ఇంట్లో ఉన్న పనిమనిషి కల్పనాతో బయట వ్యక్తులు కాంటాక్ట్ పెట్టుకొని ఈ క్రైమ్ చేశారని చెప్పారు. ప్రజలు భయాందోళనకు గురికావొద్దని.. నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు.

**వాళ్లపై నిఘా ఉంచాలి..**

నేపాలి పనిమనుషులు ఇంట్లో ఏడాది, రెండో ఏడాది పనిచేసిన కూడా వాళ్లపై నిఘా ఉంచాలని సీపీ సజ్జనార్ అన్నారు. ఈ కేసును చాలా సీరియస్‌గా తీసుకుంటున్నామని తెలిపారు. చేతులు కట్టేసి నోట్లో గుడ్డలు కుక్కి ఆమెను ఈ గ్యాంగ్ హత్య చేసిందని చెప్పారు. రిటైర్డ్ డీజీ తల్లి కోసం తనూజ హైదరాబాద్ వచ్చారని తెలిపారు. ఇటీవల రిటైర్డ్ డీజీ తల్లి మరణించారని.. అప్పటి నుంచి మృతురాలు తనూజ ఇక్కడే ఉంటున్నారని వివరించారు. ఈ కేసులో ఎంత బంగారం, నగదు పోయిందనే అంశాలపై ఆరా తీస్తున్నామని సీపీ సజ్జనార్ తెలిపారు..

## మోదీ సభ తర్వాత తెలంగాణ రాజకీయాలు మారబోతున్నాయి: రామచందర్‌రావు

**మన దునియా,హైదరాబాద్:మే 08**



ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ నెల 10వ తేదీన తెలంగాణలో పర్యటిస్తున్నారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు నారపరాజు రామచందర్‌రావు వ్యాఖ్యానించారు. ఈ సభ తర్వాత తెలంగాణ రాజకీయాలు మారబోతున్నాయని పేర్కొన్నారు. ఈ సభ ఏర్పాట్లు అన్ని దాదాపు పూర్తి అయ్యాయని చెప్పుకొచ్చారు. పరేడ్ గ్రౌండ్‌లో మోదీ హాజరయ్యే సభ ఏర్పాట్లను ఇవాళ (శుక్రవారం) రామచందర్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏబీఎన్‌తో ఆయన మాట్లాడారు.

**తెలంగాణ అభివృద్ధిలో మోదీ ప్రాధాన్యం..**

ఈరోజు నుంచి రెండు రోజులపాటు పరేడ్ గ్రౌండ్ పరిసర ప్రాంతాలు అన్ని కేంద్ర బలగాల అధీనంలోకి వెళ్తాయని వెల్లడించారు. గ్రేటర్ ఎన్నికల ముందు మోదీ సభ జరగడం తమ పార్టీకి కలిసి వచ్చే అంశమని తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో మోదీ ప్రాధాన్యం చాలా ఉందని ఉద్ఘాటించారు. రెండు లక్షలకు పైగా మందితో ఈ సభ సక్సెస్ కాబోతుందని అన్నారు. బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా మోదీ సభ కోసం తరలి వస్తున్నారని తెలిపారు. ఈ సభ కోసం ప్రత్యేక రైళ్లు, బస్సులను ఏర్పాటు చేశామని రామచందర్‌రావు పేర్కొన్నారు..

## కాంగ్రెస్‌కు డీఎంకే షాక్.. లోక్‌సభ స్పీకర్‌కు కనిమొళి కీలక లేఖ

**మన దునియా,న్యూఢిల్లీ:మే 08**




న్యూఢిల్లీ: తమిళనాడు రాజకీయాల్లో అనూహ్య మార్పు చోటుచేసుకుంది. బలమైన రాజకీయ శక్తిగా ఉన్న డీఎంకే, కాంగ్రెస్ పార్టీతో తమకున్న పొత్తు ముగిసిందని అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు డీఎంకే ఎంపీ కనిమొళి ఢిల్లీలో కీలక ప్రకటన చేశారు. దేశంలో మారుతున్న రాజకీయ పరిస్థితులు, సమీకరణాల దృష్ట్యా ఇకపై కాంగ్రెస్‌తో కలిసి నడవలేమని ఆమె స్పష్టం చేశారు. ఈ నిర్ణయం వెలువడిన వెంటనే పార్లమెంటరీ కార్యకలాపాల పరంగా కూడా డీఎంకే కీలక అడుగు వేసింది. లోక్‌సభలో తమ పార్టీ ఎంపీలకు ప్రత్యేక సీటింగ్ కేటాయించాలని కోరుతూ కనిమొళి స్పీకర్‌కు లేఖ రాశారు. ఇప్పటి వరకు సభలో కాంగ్రెస్ ఎంపీలతో కలిసి కూర్చున్న డీఎంకే సభ్యులు.. ప్రస్తుత పరిస్థితుల్లో వారితో కలిసి కూర్చోలేమని స్పష్టంగా పేర్కొన్నారు. తమ పార్టీకి చెందిన ఎంపీలందరికీ సభలో వేర్వేరుగా సీట్లు కేటాయించి, స్వతంత్రతను గౌరవించాలని ఆమె స్పీకర్‌ను విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్‌తో పొత్తు ముగియడం అనేది కేవలం ఎన్నికలకే పరిమితం కాకుండా, పార్లమెంట్ లోపల కూడా ప్రతిబింబించాలని డీఎంకే భావిస్తోంది. ఈ పరిణామం అటు తమిళనాడు రాష్ట్ర రాజకీయాల్లోనూ, ఇటు కేంద్రంలోని విపక్ష కూటముల్లోనూ పెను సంచలనంగా మారింది..

## ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయి

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**వీరన్నపేటలో ఆధ్యాత్మిక వైభవం**

**ధ్వజస్థంభ, నాభిశిలా, విగ్రహాల ప్రతిష్టా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**మన దునియా,జిల్లేడు చౌదరిగూడ:మే 08**




జిల్లేడు చౌదరిగూడ మండలం వీరన్నపేట గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి, గణేశుడు, నవగ్రహాలు, కుమారస్వామి, శివుడు, నంది, భవానీ అమ్మవారు, శ్రీ సీతారామ లక్ష్మణ స్వామివారి విగ్రహాలతో పాటు ధ్వజస్థంభం, నాభిశిలా ప్రతిష్టా మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమాలలో పాల్గొని దేవతల ఆశీస్సులు పొందారు. గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు అంజయ్య యాదవ్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం భక్తులతో ఆత్మీయంగా మాట్లాడిన ఆయన, గ్రామంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ప్రతిష్టా మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహక కమిటీని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు హఫీజ్, శ్రీధర్ రెడ్డి, సర్పంచులు సుమలత వెంకట్రాములు, దేవి రాంచరణ్, సోని శేఖర్, మాజీ సర్పంచ్ చెన్నయ్య, మాజీ ఎంపీటీసీలు సత్య ప్రమోద్, మాణయ్య నాయకులు రెడ్డి నర్సింలు, కొండి యాదయ్య, నర్సింలు, జమాల్ ఖాన్, గుడిసె బాలరాజు, ధీమ గణేష్, అంకం పాండు, రాఘవేందర్, రాజు, మల్లేష్, వినోద్ నాయక్, సత్యం ముదిరాజ్ తదితరులు, గ్రామ బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు..

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## దళపతి ధాటికి 100 మంది లాయర్ల రాజీనామా.. హీటెక్కిన తమిళ పాలిటిక్స్

మన దునియా,తమిళనాడు: మే 08




తమిళనాడు రాజకీయ రణరంగంలో ఎవరూ ఊహించని ఉత్కంఠ నెలకొంది. దళపతి విజయ్ నేతృత్వంలోని ౧ఎఖ అధికార పీఠానికి అడుగు దూరంలో నిలిచిపోవడంతో.. అటు ప్రభుత్వం, ఇటు న్యాయవ్యవస్థలో అనూహ్య మార్పులు మొదలయ్యాయి.దీంతో ప్రస్తుత డీఎంకే ప్రభుత్వం తరఫున కోర్టుల్లో వాదనలు వినిపిస్తున్న 100 మందికి పైగా లా ఆఫీసర్లు మూకుమ్మడిగా తమ పదవులకు రాజీనామా చేశారు. అడ్వకేట్ జనరల్ పి.ఎస్. రామన్ నేతృత్వంలోని ఈ టీమ్.. ప్రభుత్వం మారబోతున్న తరుణంలో నైతిక బాధ్యతగా తప్పుకుంటున్నట్లు ప్రకటించింది.సాధారణంగా ప్రభుత్వం మారినప్పుడు పాత ప్రభుత్వం నియమించిన లీగల్ టీమ్ తప్పుకోవడం ఆనవాయితీ. అయితే ప్రస్తుత పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. విజయ్ పార్టీకి ఇంకా పూర్తి మెజారిటీ రాకపోవడం, కాంగ్రెస్ మద్దతుతో 113 వద్దే ఆగిపోవడంతో కొత్త ప్రభుత్వం ఎప్పుడు కొలువుదీరుతుందో స్పష్టత లేదు. దీంతో కోర్టుల్లో రాష్ట్ర ప్రభుత్వం తరఫున వాదించేవారు లేకపోతే ఇబ్బంది కలుగుతుందని భావించి, కొత్త టీమ్ వచ్చే వరకు మరో వారం రోజులు పదవుల్లో కొనసాగాలని గవర్నర్ కార్యాలయం వీరిని కోరింది. రాజకీయ నియామకాలే అయినప్పటికీ.. రాజ్యాంగపరమైన సంక్షోభం రాకూడదనే ఉద్దేశంతో ఈ తాత్కాలిక ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ విజయ్‌కు స్పష్టమైన సంకేతాలిచ్చారు. 24 గంటల్లో రెండుసార్లు భేటీ అయినప్పటికీ, సంఖ్యా బలాన్ని నిరూపించుకుంటేనే ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానిస్తానని తెగేసి చెప్పారు. అటు సీపీఎం, సీపీఐ, వీసీకే వంటి పార్టీలు ఇంకా విజయ్ వైపు మొగ్గు చూపకపోవడం ఉత్కంఠను పెంచుతోంది. ఒకవేళ డీఎంకే, అన్నాడీఎంకేలు కలిసి తమను అడ్డుకోవాలని చూస్తే, తమ పార్టీకి చెందిన 108 మంది ఎమ్మెల్యేలు మూకుమ్మడిగా రాజీనామా చేస్తారని విజయ్ హెచ్చరించారు. మొత్తానికి లాయర్ల రాజీనామాల నుంచి ఎమ్మెల్యేల హెచ్చరికల దాకా.. తమిళ పాలిటిక్స్ ఇప్పుడు ఒక హై-వోల్టేజ్ క్లైమాక్స్ సీన్‌ను తలపిస్తున్నాయి. ఏ క్షణంలో ఏం జరుగుతుందోనని దేశవ్యాప్తంగా ప్రజలు ఆసక్తిగా ఈ పరిణామాలను గమనిస్న్?న్నారు.

## పడుకునే ముందు వాము నీటిని తాగితే ఇన్ని లాభాలా?

వామును మెత్తటి పౌడర్‌గా చేసుకుని నిల్వ చేసుకోవాలి. పంటి నొప్పితో ఇబ్బంది పడుతున్నవారు.. అర టీ స్పూన్ వాము పౌడర్, కొద్దిగా ఆలివ్ ఆయిల్, గోరువెచ్చని నీటితో కలిపి తాగితే, పంటి నొప్పిని తగ్గిస్తుంది. అంతేకాదు..నోటి దుర్వాసన కూడా దూరమవుతుంది. గోరువెచ్చని నీటిలో వాము పౌడర్ కలిపి తాగడం వల్ల నెలసరి సమయంలో మహిళలు ఎదుర్కొనే తిమ్మిర్లు, కడుపు నొప్పిని దూరం చేస్తుంది. పొత్తి కడుపు తగ్గుతుంది. ఇలా క్రమంగా వాము వాటర్ తాగుతూ ఉంటే.. బరువు కూడా తగ్గుతారు. ఇందుకోసం వాము పొడి లేదంటే, వాముని నేరుగా కూడా తీసుకోవచ్చు. వాములో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల శ్వాస కోస వ్యాధులు రాకుండా ఉంటాయి. ఒక వేళ జలుబు, దగ్గు, కఫం లాంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ నీటిని తాగడం వల్ల అవి తగ్గుముఖం పడతాయి. రాత్రి పడుకునే ముందు ఇలా గోరువెచ్చని నీటిలో వాము పౌడర్‌ని కలిపి తాగడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. సాధారణంగా కడుపు ఉబ్బరం, త్రేన్పులు, జీర్ణ సమస్యల్ని దూరం చేయడంలో ఈ వాము వాటర్ బాగా హెల్ప్ చేస్తాయి. వాముని కప్పున్నర నీటిలో వేసి మరిగించి కప్పు అయ్యే వరకూ ఉంచాలి. దీనిని ఫిల్టర్ చేసి రెగ్యులర్‌గా తీసుకుంటే బరువు తగ్గుతారు. పిల్లలకు అరుగుదల సరిగ్గా లేకపోయినా, పెద్దలు గ్యాస్ లాంటి వాటితో బాధ పడుతున్నా వాము ఔషధంగా పనిచేస్తుంది. వాముతో జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది.

## అలాంటివారు ఈ పండు తినకండి!

జామ పండు.. పేదల ఆపిల్ గా పేరు దక్కించుకున్న జామ పండు అన్ని సీజన్లో విరివిగా లభిస్తుంది. దానిమ్మ పండ్లతో పోల్చుకుంటే ఖర్చు కూడా చాలా తక్కువ. చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు కూడా జామ పండును ఎంతో ఇష్టంగా తింటారు. జామపండు పోషకాలకు నిలయం అని చెప్పవచ్చు. ఇకపోతే జామ పండు తినడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా లభిస్తాయి.. అయితే కొంతమందికి జామపండు పడదు. కొంతమందికి సైడ్ ఎఫెక్ట్స్ కూడా వస్తాయి. ఇంకొంతమంది ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఇకపోతే ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు జామ పండు తినకూడదో ఇప్పుడు చూద్దాం. జామ పండు చలికాలంలో తింటే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఇందులో ఉండే విటమిన్ సి ఇమ్యూనిటీ పవర్ ను పెంచుతుంది. జామ పండు తినడం వల్ల రక్తపోటు తగ్గడంతో పాటు గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. జామ పండులో ఉండే విటమిన్ ఏ కంటి ఆరోగ్యాన్ని పెంచుతుంది. అలాగే శరీరానికి కావలసిన విటమిన్ డి కూడా లభిస్తుంది. ఇన్ని పోషకాలు ఉన్న జామ పండు కి కొంత మంది దూరంగా ఉండాలి.అలర్జీ సమస్యలతో బాధపడేవారు జామపండు తినకపోవడం మంచిది. అలాగే చర్మవ్యాధులు, శ్వాసకోశ వ్యాధులతో బాధ పడే వారు కూడా జామపండు తినకూడదు. జామ పండు తింటే చర్మం పై దద్దుర్లు, మంట, వాపు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమస్యలు ఉన్నవారు జామపండుకు దూరంగా ఉండటమే మేలు అని నిపుణులు చెబుతున్నారు. అలాగే గ్యాస్ట్రిక్, ఎసిడిటీ వంటి సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండాలి. జామ పండు జీర్ణం అవ్వడానికి ఎక్కువ సమయం పడుతుంది కాబట్టి జీర్ణ సంబంధిత సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండటమే మంచిది.



# కొలెస్ట్రాల్ ఉన్న వారు నెయ్యి తినవచ్చా..?

నెయ్యి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. నెయ్యిలో పోషకాలతో పాటు ఔషధ గుణాలు పుష్కలంగా దాగున్నాయి.. నెయ్యి తీసుకోవడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. నెయ్యిలో అనేక విటమిన్లు, కాల్షియం, పొటాషియం ఉన్నాయి. ఇది కాకుండా, నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా ఉన్నాయి. నెయ్యి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. నెయ్యిలో పోషకాలతో పాటు ఔషధ గుణాలు పుష్కలంగా దాగున్నాయి.. నెయ్యి తీసుకోవడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. నెయ్యిలో అనేక విటమిన్లు, కాల్షియం, పొటాషియం ఉన్నాయి. ఇది కాకుండా, నెయ్యిలో ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా ఉన్నాయి. శరీరానికి శక్తి రావాలంటే నెయ్యి తినాలని నిపుణులు చెబుతున్నారు. నెయ్యి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. చర్మం, జుట్టు సమస్యలను కూడా నయం చేస్తుంది. నెయ్యి పోషకాలకు పవర్ హౌస్‌గా పేర్కొంటారు. శరీరానికి ఎంతో అవసరమైన విటమిన్-ఎ, విటమిన్-ఇ, విటమిన్-బి విటమిన్ కే తోపాటు విటమిన్ డి పుష్కలంగా ఉంటాయి.. అంతేకాకుండా.. ఒమేగా -3, ఒమేగా-6 వంటి ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు, లినోలిక్, బ్యుటిరిక్ యాసిడ్స్ వంటి పోషకాలు ఉన్నాయి. నెయ్యిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, ప్రస్తుత కాలంలో కొలెస్ట్రాల్‌తోపాటు ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారు నెయ్యిని తినవచ్చా.. లేదా..? తింటే ఏమవుతుంది..? ఒకవేళ తింటే ఎంత తినాలి.. అనే ప్రశ్నలు సాధారణంగా ప్రతి ఒక్కరినీ వెంటాడుతున్నాయి. ఆయుర్వేదంలో ఔషధ వినియోగం: నెయ్యిలోని పోషకాలు, విశిష్ట లక్షణాల కారణంగా ఆయుర్వేదంలో ఔషధంగా ఉపయోగిస్తారు. నెయ్యి శరీరంలో మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతూ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుందని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు..కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారు కూడా నెయ్యి తినవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.. అయితే.. రోజుకు కేవలం 2 నుంచి 3 స్పూన్లు నెయ్యి మాత్రమే తీసుకోవడం మంచిది.. అంతకు మించి నెయ్యి తీసుకోకూడదని పేర్కొంటున్నారు.కాబట్టి శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగకుండా జాగ్రత్తపడాలి. చెడు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని పేర్కొంటున్నారు.. కొలెస్ట్రాల్ ఉన్నవారు ముందుగా వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకుని.. వారి సూచనల ప్రకారం.. నెయ్యిని తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.



## వెల్లుల్లి పరిమితి దాటి తింటే అనారోగ్య సమస్యలు తప్పవు

వెల్లుల్లిని ఆయుర్వేదం ప్రకారం సర్వ రోగ నివారిణిగా పిలుస్తారు. ముఖ్యంగా వెల్లుల్లి లేకుండా ఏ భారతీయ వంటకం ఉండదంటే అతిశయోక్తి కానేకాదు. వెల్లుల్లి కేవలం రుచి కోసమే కాకుండా..ఆరోగ్యపరంగా కూడా చాలా లాభదాయకం. ప్రతి భారతీయుని కిచెన్‌లో తప్పకుండా లభించే పదార్థం వెల్లుల్లి, సాధారణంగా వెల్లుల్లిని తాలింపు కోసం లేదా వంటల రుచి కోసం ఉపయోగిస్తుంటారు. అయితే అంతకుమించిన ఆరోగ్య ప్రయోజనాలు వెల్లుల్లిలో దాగున్నాయి. అందుకే తల్లి చేసే మేలు వెల్లుల్లి కూడా చేయదంటారు. కానీ వెల్లుల్లిని మోతాదుకు మించి తినకూడదంటారు. పరిమితి దాటితే వెల్లుల్లితో అనర్ధాలే ఎక్కువ. ఆ వివరాలు మీ కోసం..వెల్లుల్లిని ఆయుర్వేద శాస్త్రంలో ఆరోగ్య ఖజానాగా పిలుస్తారు. ఎందుకంటే వెల్లుల్లిలోని పోషక పదార్ధాలు చాలా ఎక్కువ. ఇందులో విటమిన్ బి1, కాల్షియం, కాపర్, పొటాషియం, ఫాస్పరస్, ఐరన్ వంటి న్యూట్రియంట్లు ఉన్నాయి. అయితే మోతాదు దాటకూడదు. వెల్లుల్లి మోతాదు దాటి తినడం వల్ల ఛాతీలో మంట సమస్య ఏర్పడుతుంది. దీనికి కారణం వెల్లుల్లిలో ఎసిడిక్ కాంపౌండ్ ఎక్కువగా ఉండటం. ఈ మంట చాలా సందర్భాల్లో భరించలేకుండా ఉంటుంది.వెల్లుల్లితో రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. అందుకే లో బీపీ రోగులు వెల్లుల్లి తీసుకోకూడదు. వెల్లుల్లి అతిగా తీసుకుంటే హైపర్ టెన్షన్ సమస్య ఏర్పడవచ్చు. శరీరంలో విపరీతమైన అలసట ఉంటుంది. వెల్లుల్లి స్వభావం వేడి చేసేది కావడంతో వేసవిలో వెల్లుల్లికి దూరంగా ఉండాలి. చలి సంబంధిత సమస్యలున్నప్పుడు వెల్లుల్లి తినడం చాలామందికి అలవాటు. ఆరోగ్యానికి ఎంతమంచిదైనా సరే రోజుకు 1-2 రెమ్మలకు మించి తినకూడదు. అదే పనిగా వెల్లుల్లి తింటే నోటి దుర్వాసన కూడా వస్తుంది.



## ఒత్తిడిని తగ్గించుకోవాలంటే ఏం చేయాలో తెలుసా?

ఈ రోజుల్లో ఉద్యోగ రీత్యా లేదా ప్రేమ, డబ్బు లేదా ఫ్యామిలీ పరంగా ఏదయినా కారణం చేత చాలామంది టెన్షన్ లేదా ఒత్తిడికి గురవుతారు. దీని వలన మన మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది. ప్రతి చిన్న దానికి ఎక్కువగా ఆలోచించడం వలన కూడా టెన్షన్, ఒత్తిడి వంటివి పెరుగుతాయి. మనం ఇతరులతో ఎలా మాట్లాడాలి వారు మనకు ఎలా స్పందిస్తారో ముందుగా ఊహించుకొని మనం అనుకున్న అంచానాలు రీచ్ అవ్వకపోయినా ఒత్తిడికి గురవుతారు. కాబట్టి మనం ప్రతి విషయంలో ఎలా జరిగిన దానిని స్వీకరించగలగాలి అంతేగాని దాని గురించి ఆలోచిస్తూ ఉండకూడదు. మన మూడ్ సరిగ్గా లేకపోయిన ఆ సమయంలో మనం తీసుకునే నిర్ణయాలు చెడుగా ఉంటాయి. దీని వలన మనం అవతలివారిలో నెగిటివిటీ ని పెంచిన వారమవుతాము. తరువాత మనం వారు మన గురించి ఏమి ఆలోచిస్తున్నారో అని అనుకుంటూ ఉంటాము ఇలా ఆలోచనలతో ఒత్తిడికి గురవుతాము. కాబట్టి మన మూడ్ బాగోలేనప్పుడు ఎటువంటి నిర్ణయాలు తీసుకోకపోవడమే మంచిది. లావుగా ఉన్నామని లేదా సన్నగా ఉన్నామని లేదా ఏదయినా మానసిక, శారీరక సమస్య వచ్చినా కొందరు చాలా బాధపడుతుంటారు. అంతే కానీ సమస్యకు పరిష్కారం వెతకరు. కాబట్టి మనం ఏదయినా సమస్య వచ్చినప్పుడు బాధపడకుండా దానికి పరిష్కారం వెతకాలి. ఈ మధ్య చాలామంది దానిలోనే సినిమాలు, సీరియళ్లు, షోస్ చూస్తున్నారు కాబట్టి దీని వలన మనం ఎక్కువ సమయం స్క్రీన్ మీద గడుపుతున్నారు. దీని వలన మెంటల్ హెల్త్ ఇష్యూస్ వచ్చే అవకాశం ఉంది. కాబట్టి మనం లో సినిమాలు, సిరీస్ లు చూసేటప్పుడు మధ్యమధ్యలో బ్రేక్ ఇస్తూ ఉండాలి దాని వలన మన ఆరోగ్యానికి మంచిది. ఒత్తిడి వలన మనకు గుండె సమస్యలు, ఆస్తమా, హైపర్ టెన్షన్, జుట్టు రాలడం వంటి సమస్యలు వస్తాయి. ఒత్తిడిని, టెన్షన్ ను తగ్గించుకోవడానికి మనం మొదట ఎక్కువగా ఆలోచించడం తగ్గించు కోవాలి. ఇంకా యోగా, ధ్యానం వంటివి చేస్తూ ఉండాలి. వీటి వలన రిలీఫ్ గా ఉంటుంది.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
మే ౹ శనివారం ౹ 9 ౹ 2026


# ఐపీఎల్‌లో భారీ మార్పులు.. 2028 నుంచి 94 మ్యాచ్‌ల మెగా టోర్నీ!

**2028 నుంచి ఐపీఎల్‌ను 94 మ్యాచ్‌లకు విస్తరించాలని బీసీసీఐ ప్రణాళిక**

**10 జట్లకు పూర్తిస్థాయి హోమ్ అండ్ అవే ఫార్మాట్‌ను తిరిగి ప్రవేశపెట్టే యోచన**

**కొత్త జట్లను చేర్చే ఆలోచన లేదన్న ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్**

**టోర్నీ మధ్యలో తగ్గుతున్న ఆసక్తిని నిలబెట్టి, అభిమానులకు స్పష్టత ఇవ్వడమే లక్ష్యం**

ఈ ప్రణాళిక అమలుకు ఐసీసీ ఫ్యూచర్ టూర్స్ ప్రోగ్రామ్‌లో ప్రత్యేక విండో అవసరం

ప్రపంచంలోనే అత్యంత ఆదరణ పొందిన టీ20 లీగ్ ఐపీఎల్ స్వరూపాన్ని సమూలంగా మార్చేందుకు బీసీసీఐ భారీ ప్రణాళికలు రచిస్తోంది. 2028 సీజన్ నుంచి టోర్నీలో మ్యాచ్‌ల సంఖ్యను ఏకంగా 94కి పెంచాలని, పది జట్లకు పూర్తిస్థాయిలో హోమ్ అండ్ అవే ఫార్మాట్‌ను అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మార్పు ద్వారా టోర్నీని మరింత ఆకర్షణీయంగా, అభిమానులకు మరింత సులభంగా అర్థమయ్యేలా చేయాలన్నది బోర్డు ప్రధాన ఉద్దేశం.

పూర్తిస్థాయి హోమ్ అండ్ అవే ఫార్మాట్ దిశగా అడుగులు

ప్రస్తుతం ఐపీఎల్‌లో 10 జట్లు ఉన్నప్పటికీ, 'వర్చువల్ గ్రూప్' విధానం అమలవుతోంది. దీనివల్ల ప్రతి జట్టూ అన్ని జట్లతో రెండేసి సార్లు తలపడటం లేదు. ఈ గందరగోళానికి తెరదించి, పాత పద్ధతిలో ప్రతి జట్టూ మిగిలిన తొమ్మిది జట్లతో రెండేసి మ్యాచ్‌లు (ఒకటి స్వదేశంలో, మరొకటి ప్రత్యర్థి గడ్డపై) ఆడేలా కొత్త ఫార్మాట్‌ను తీసుకురావాలని బీసీసీఐ భావిస్తోంది. ఈ విధానంలో ప్రతి జట్టు లీగ్ దశలో 18 మ్యాచ్‌లు ఆడుతుంది. దీంతో టోర్నీ మొత్తం మ్యాచ్‌ల సంఖ్య ప్రస్తుత 74 నుంచి 94కి పెరుగుతుంది. ఈ ప్రణాళికలను ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ స్వయంగా ధ్రువీకరించారు.

కొత్త జట్లు లేవు.. నాణ్యతే ముఖ్యం: అరుణ్ ధుమాల్

మ్యాచ్‌ల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, కొత్త ఫ్రాంచైజీలను చేర్చే ఆలోచన లేదని అరుణ్ ధుమాల్ స్పష్టం చేశారు. "ప్రతి జట్టుకు సమానంగా హోమ్, అవే మ్యాచ్‌లు కల్పించాలంటే, మనం 74 నుంచి 94 మ్యాచ్‌ల వరకు వెళ్లవచ్చు. అయితే, జట్ల సంఖ్యను మాత్రం పదికి పరిమితం చేస్తాం" అని ఆయన వివరించారు. టోర్నీలో నాణ్యతను కాపాడటం, దేశీయ ప్రతిభావంతుల కొరత ఏర్పడకుండా చూడటానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

అసలు సవాల్ ఐసీసీ క్యాలెండరే

ఈ ప్రణాళిక అమలుకు అతిపెద్ద అడ్డంకి ఐసీసీ ఫ్యూచర్ టూర్స్ ప్రోగ్రామ్ (ఎఫ్‌టీపీ). 2027 వరకు ఉన్న ప్రస్తుత క్యాలెండర్‌లో 94 మ్యాచ్‌ల టోర్నీకి సరిపడా సమయం లేదు. ఈ అదనపు 20 మ్యాచ్‌ల కోసం సుమారు మూడు వారాల సమయం అదనంగా అవసరమవుతుంది. అందువల్ల తదుపరి ఐసీసీ సైకిల్‌లో ఐపీఎల్ కోసం ప్రత్యేకంగా రెండున్నర నెలల విండోను సాధించడంపై బీసీసీఐ దృష్టి సారించనుంది.

ఆసక్తి తగ్గకుండా చూసేందుకే ఈ మార్పులు

గత కొన్ని సీజన్లుగా టోర్నీ మధ్య భాగంలో ("మిడ్-లీగ్ ఫెటీగ్") ప్రేక్షకుల్లో ఆసక్తి కొద్దిగా తగ్గుతున్నట్లు విశ్లేషణలు చెబుతున్నాయి. గ్రూపుల విధానంలోని పాయింట్ల పట్టిక గందరగోళంగా ఉండటమే దీనికి కారణమని భావిస్తున్నారు. అదే 'ఫుట్‌బాల్ తరహా' సింగిల్ లీగ్ టేబుల్ అయితే, ప్రతి మ్యాచ్‌కూ ప్రాధాన్యం పెరుగుతుంది. అభిమానులు చివరి వరకు ఆసక్తిగా టోర్నీని అనుసరిస్తారు. ఈ వ్యూహాత్మక మార్పు వాణిజ్యపరంగా కూడా ప్రసారకర్తలకు, వాటాదారులకు భారీ ప్రయోజనాలు చేకూరుస్తుందని బీసీసీఐ అంచనా వేస్తోంది.



# ఐపీఎల్ లో ఇవాళ... కేకేఆర్ వర్సెస్ డీసీ

**ఢిల్లీతో మ్యాచ్‌లో టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న కేకేఆర్**

**పిచ్‌ను అంచనా వేసేందుకే బౌలింగ్ చేస్తున్నామన్న రహానే**

**టాస్‌తో సంబంధం లేకుండా ఆడేందుకు సిద్ధమన్న అక్షర్ పటేల్**

**ఢిల్లీ జట్టులో రెండు మార్పులు.. కోల్‌కతాలో మార్పుల్లేవు**

**ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం ఈ పోరుకు వేదికగా నిలుస్తోంది.టాస్ గెలిచిన అనంతరం కేకేఆర్ కెప్టెన్ అజింక్య రహానే మాట్లాడుతూ.. గత కొన్ని మ్యాచ్‌లుగా ఈ పిచ్ విభిన్నంగా ప్రవర్తిస్తోందని, కొన్నిసార్లు భారీ స్కోర్లు, మరికొన్నిసార్లు స్వల్ప స్కోర్లు నమోదయ్యాయని గుర్తుచేశాడు. అందుకే, పిచ్‌ను ముందుగా అంచనా వేసి, దానికి అనుగుణంగా ఛేజింగ్ చేయడం సులువుగా ఉంటుందని భావించి ఫీల్డింగ్ తీసుకున్నట్లు వివరించాడు. తమ జట్టులో ఎలాంటి మార్పులు చేయలేదని రహానే స్పష్టం చేశాడు.మరోవైపు, టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగడంపై ఢిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్ స్పందించాడు. టాస్‌తో సంబంధం లేకుండా బ్యాటింగ్ అయినా, బౌలింగ్ అయినా తొలి బంతి నుంచే సిద్ధంగా ఉండాలని అన్నాడు. ఢిల్లీ పిచ్ నెమ్మదిగా ఉండటం వల్ల స్పిన్నర్లకు కాస్త సహకారం లభిస్తుందని అంచనా వేశాడు. తమ జట్టులో రెండు మార్పులు చేసినట్లు తెలిపాడు. టి.నటరాజన్ స్థానంలో ముకేశ్ కుమార్, కొత్తగా విప్రాజ్ నిగమ్ తుది జట్టులోకి వచ్చారని వెల్లడించాడు.పాయింట్ల పట్టికలో ఢిల్లీ ఏడో స్థానంలో ఉండగా, కేకేఆర్ ఎనిమిదో స్థానంలో కొనసాగుతోంది.

ఇరు జట్ల వివరాలు

కోల్‌కతా నైట్ రైడర్స్ అజింక్య రహానే (కెప్టెన్), అంగ్‌క్రిష్ రఘువంశీ (వికెట్ కీపర్), కామెరూన్ గ్రీన్, రోవ్‌మన్ పావెల్, మనీశ్ పాండే, రింకూ సింగ్, సునీల్ నరైన్, అనుకుల్ రాయ్, కార్తీక్ త్యాగి, వైభవ్ అరోరా, వరుణ్ చక్రవర్తి. ఇంపాక్ట్ సబ్స్: రమణ్‌దీప్ సింగ్, ఫిన్ అలెన్, తేజస్వి దహియా, నవదీప్ సైనీ, టిమ్ సీఫెర్ట్.

ఢిల్లీ క్యాపిటల్స్ పతుమ్ నిస్సంక, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీశ్ రాణా, సమీర్ రిజ్వీ, ట్రిస్టన్ స్టబ్స్, అక్షర్ పటేల్ (కెప్టెన్), అశుతోష్ శర్మ, విప్రజ్ నిగమ్, మిచెల్ స్టార్క్, లుంగి ఎంగిడి, ముకేశ్ కుమార్.ఇంపాక్ట్ సబ్స్: కరుణ్ నాయర్, కుల్దీప్ యాదవ్, టి.నటరాజన్, అభిషేక్ పోరెల్, డేవిడ్ మిల్లర్.



## బౌలర్లకు అన్యాయం జరుగుతోంది.. ఆ నిబంధన మార్చండి: గంగూలీకి గవాస్కర్ కీలక సూచన



**క్రికెట్‌లో బ్యాటర్ల ఆధిపత్యంపై గవాస్కర్ ఆందోళన**

**బౌన్సర్లకు సంబంధించిన వైడ్ నిబంధన మార్చాలని సూచన**


**గతంలో బౌన్సర్లను తిరిగి ప్రవేశపెట్టడం వల్లే పించ్ హిట్టర్లు కనుమరుగయ్యారని వెల్లడి**

**బౌలర్లకు న్యాయం చేయాలంటూ ఐసీసీ కమిటీ ఛైర్మన్ గంగూలీకి విజ్ఞప్తి**

టీ20 క్రికెట్ వచ్చిన తర్వాత ఈ ఆట పూర్తిగా బ్యాటర్లకు అనుకూలంగా మారిపోయిందని, బౌలర్లకు తీవ్ర అన్యాయం జరుగుతోందని భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ఆందోళన వ్యక్తం చేశాడు. బౌండరీల కుదింపు, కఠినమైన ఫీల్డింగ్ ఆంక్షలు, శక్తిమంతమైన బ్యాట్‌లతో బ్యాటర్లు రాజ్యమేలుతున్నారని, ఆటలో సమతుల్యత తీసుకురావడానికి ఐసీసీ వెంటనే నిబంధనలు మార్చాలని సన్నీ సూచించాడు. ముఖ్యంగా బౌన్సర్లకు సంబంధించిన "వైడ్ బాల్" నిబంధనను పునఃసమీక్షించాలని డిమాండ్ చేశాడు.ప్రస్తుతం బ్యాటర్ తల మీదుగా బంతి వెళ్తే, దానిని వెంటనే వైడ్ ఇస్తున్నారని, ఇది ఫాస్ట్ బౌలర్ చేతులు కట్టేసి బౌలింగ్ చేయమని చెప్పినట్లుగా ఉందని గవాస్కర్ పేర్కొన్నాడు. "ఒక ఫాస్ట్ బౌలర్‌కు కొంత వెసులుబాటు ఇవ్వాలి కదా? ఇప్పటికే బౌండరీలు చిన్నవి చేసి బౌలర్లను నష్టపరుస్తున్నారు. ఇప్పుడు తల మీదుగా వెళ్లే బంతిని వైడ్ అనడం వారిని మరింత బలహీనపరచడమే. బ్యాటర్ సాధారణంగా నిలబడినప్పుడు, అతని తల పైనుంచి దాదాపు ఒక అడుగు (బ్యాట్ హ్యాండిల్ పొడవు) ఎత్తు వరకు బౌన్సర్ వేసేందుకు అనుమతిస్తే, ఫాస్ట్ బౌలర్లకు కొంత ఉపశమనం లభిస్తుంది" అని గవాస్కర్ వివరించాడు.గతంలో పరిమిత ఓవర్ల క్రికెట్‌లో బౌన్సర్లు పూర్తిగా నిషేధించినప్పుడు జరిగిన పరిణామాలను గవాస్కర్ గుర్తుచేశాడు. "అప్పట్లో టెస్టుల్లో 9 లేదా 10వ స్థానంలో బ్యాటింగ్ చేసే ఆటగాళ్లు, వన్డేల్లో పించ్ హిట్టర్ల పేరుతో 3, 4 స్థానాల్లో వచ్చి ఆడేవారు. వసీం అక్రమ్, వకార్ యూనిస్, అంబ్రోస్, డొనాల్డ్, శ్రీనాథ్ వంటి మేటి బౌలర్లను కూడా వారు నిర్భయంగా బాదేసేవారు. ఎందుకంటే తలకు బంతి తగులుతుందనే భయం వారికి లేదు" అని అన్నాడు."నేను ఐసీసీ క్రికెట్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మిగతా సభ్యుల మద్దతుతో బౌన్సర్‌ను తిరిగి ప్రవేశపెట్టాం. ప్రతి బ్యాటర్‌కు ఓవర్‌కు ఒక బౌన్సర్ అనుమతించాం. దీంతో పించ్ హిట్టర్లు కనుమరుగయ్యారు. బౌలర్లకు వారి ప్రధాన ఆయుధం తిరిగి లభించింది. ఒక బ్యాటర్ ఎలాంటి షాట్ ఆడాలనే దానిపై మీరు ఆంక్షలు పెట్టనప్పుడు, బౌలర్ల విషయంలో ఎందుకు అన్ని ఆంక్షలు విధిస్తున్నారు?" అని గవాస్కర్ ప్రశ్నించాడు.ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఐసీసీ క్రికెట్ కమిటీ ఛైర్మన్‌గా ఉన్న సౌరవ్ గంగూలీ రాబోయే సమావేశంలో బౌలర్ల గురించి ఆలోచించాలని గవాస్కర్ విజ్ఞప్తి చేశాడు. "తదుపరి ఐసీసీ సమావేశంలో దయచేసి బౌలర్ల గురించి కూడా ఆలోచించు సౌరవ్. వైడ్ బౌన్సర్ నిబంధనలో వారికి కొంత వెసులుబాటు కల్పించు. ఇది ఆటలో సమతుల్యతను కొద్దిగానైనా పెంచుతుంది" అని సన్నీ చెప్పుకొచ్చాడు.

## కోహ్లీ సలహాతో అతడినే బోల్తా కొట్టించిన యువ బౌలర్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఇచ్చిన సలహాని అతనిపైనే అస్త్రంగా ప్రయోగించి వికెట్ తీశానని లక్నో సూపర్ జెయింట్స్ యువ పేసర్ ప్రిన్స్ యాదవ్ వెల్లడించాడు. గురువారం ఏకనా స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో కోహ్లీ రెండు బంతులు మాత్రమే ఆడి డకౌట్‌గా వెనుదిరిగాడు. ఈ కీలక వికెట్‌ను ప్రిన్స్ యాదవ్ తీయడం విశేషం.ప్రిన్స్ యాదవ్ మొదట ఒక అవుట్‌స్వింగర్ వేసి, ఆ తర్వాత 140.4 కిలోమీటర్ల వేగంతో పదునైన ఇన్‌స్వింగర్‌ను సంధించాడు. బంతిని అంచనా వేయడంలో విఫలమైన కోహ్లీ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. రన్ ఛేజింగ్‌లో విరాట్ కోహ్లీ డకౌట్ కావడం గత 9 ఏళ్లలో ఇదే తొలిసారి. 2017లో ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై చివరిసారిగా అతడు డకౌట్ అయ్యాడు.మ్యాచ్ అనంతరం ప్రిన్స్ యాదవ్ మాట్లాడుతూ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నాడు. "గత మ్యాచ్ తర్వాత విరాట్ భయ్యా నాతో మాట్లాడారు. పిచ్‌పై బంతి సీమ్ అవుతున్నప్పుడు, ఒకే లెంగ్త్‌లో బౌలింగ్ చేయాలని ఆయనే నాకు సలహా ఇచ్చాడు" అని తెలిపాడు. కోహ్లీ ఇచ్చిన ఈ సలహానే తాను అతడికి వ్యతిరేకంగా ఉపయోగించానని పరోక్షంగా చెప్పాడు.ఈ మ్యాచ్‌లో ప్రిన్స్ అద్భుతంగా రాణించాడు. కోహ్లీతో పాటు దేవదత్ పడిక్కల్, జితేష్ శర్మ వికెట్లను కూడా పడగొట్టి 4 ఓవర్లలో 33 పరుగులిచ్చి 3 వికెట్లు తీశాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 10 మ్యాచ్‌ల్లో 16 వికెట్లు తీసి, లక్నో తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు.ఈ విజయంతో లక్నో తమ ప్లేఆఫ్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. వరుసగా ఆరు ఓటముల తర్వాత విజయం సాధించింది. అయినప్పటికీ, 6 పాయింట్లతో లక్నో పట్టికలో అట్టడుగు స్థానంలోనే ఉంది. మే 10న చెన్నై సూపర్ కింగ్స్‌తో తమ తదుపరి మ్యాచ్ ఆడనుంది.





మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## 'సర్కే చునార్' సాంగ్ వివాదం.. క్షమాపణ చెప్పిన నటి నోరా ఫతేహి



**'సర్కే చునార్' పాట వివాదంపై మహిళా కమిషన్ ఎదుట హాజరైన నోరా**

**రాతపూర్వకంగా క్షమాపణ చెప్పిన బాలీవుడ్ నటి**

**కొంతమంది అనాథ బాలికల చదువు బాధ్యత తీసుకుంటానని ప్రకటన**

**గతంలో ఇదే పాటపై సంజయ్ దత్ కూడా క్షమాపణ చెప్పిన వైనం**

బాలీవుడ్ నటి నోరా ఫతేహి 'సర్కే చునార్' పాట వివాదంపై జాతీయ మహిళా కమిషన్ (చీజటౌ) ఎదుట హాజరయ్యారు. ఈ పాటలో మహిళలను అభ్యంతరకరంగా చిత్రీకరించారన్న ఆరోపణల నేపథ్యంలో, ఆమె గురువారం ఢిల్లీలో కమిషన్ ముందుకు వచ్చి రాతపూర్వకంగా క్షమాపణలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎవరి మనోభావాలనూ దెబ్బతీయాలనే ఉద్దేశం తనకు లేదని స్పష్టం చేశారు."నన్ను ఆ పరిస్థితిలోకి నెట్టారు. ఒక కళాకారిణిగా నా బాధ్యతను నేను అర్థం చేసుకున్నాను. జరిగిన దానికి క్షమాపణ చెబుతున్నాను," అని నోరా వివరించారు. ఈ వివాదానికి పరిష్కారంగా కొంతమంది అనాథ బాలికల విద్యా బాధ్యతలను స్పాన్సర్ చేయాలని నిర్ణయించుకున్నట్లు ఆమె వెల్లడించారు. కమిషన్ సభ్యులు తనకు ఎంతో సహాయం చేశారని పేర్కొన్నారు. 'కేడీ ది డెవిల్' చిత్రంలోని ఈ పాట హిందీ వెర్షన్‌పై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైన సంగతి తెలిసిందే. గత నెలలో ఇదే పాటకు సంబంధించి నటుడు సంజయ్ దత్ కూడా మహిళా కమిషన్ ఎదుట హాజరై క్షమాపణలు చెప్పారు. ఆయన కూడా 50 మంది గిరిజన బాలికల విద్యకు సహాయం అందిస్తానని ప్రకటించారు. తాను ఈ పాట కన్నడ వెర్షన్‌లో మాత్రమే నటించానని, హిందీ వెర్షన్ సాహిత్యం గురించి తనకు తెలియదని, తన అనుమతి లేకుండానే విడుదల చేశారని నోరా గతంలోనే స్పష్టం చేశారు. ప్రజల నుంచి తీవ్ర విమర్శలు రావడంతో మేకర్స్ ఈ పాట హిందీ వెర్షన్‌ను యూట్యూబ్ నుంచి తొలగించారు.

## ఎన్నారై మోసం కేసు.. నటి అషురెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ

**తనపై నమోదైన కేసులో దర్యాప్తు నిలిపివేయాలని కోరిన అషురెడ్డి**


**దర్యాప్తు నిలిపివేతకు, కఠిన చర్యల నుంచి మినహాయింపునకు నిరాకరణ**

**పెళ్లి పేరుతో రూ.10.5 కోట్లు వసూలు చేశారంటూ ఆరోపణలు**

**కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణ జూన్ 9కి వాయిదా**

పెళ్లి పేరుతో ఎన్నారై వ్యాపారవేత్తను మోసం చేశారన్న ఆరోపణలపై నమోదైన క్రిమినల్ కేసులో సినీ నటి అషురెడ్డికి (వెంకట అశ్వినిరెడ్డి) తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తనపైనా, తన తల్లి యశోదరెడ్డిపైనా నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని, దర్యాప్తును నిలిపివేయాలని ఆమె దాఖలు చేసిన పిటిషన్‌పై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. కఠిన చర్యలు తీసుకోకుండా మినహాయింపు ఇవ్వాలన్న అభ్యర్థనను కూడా తోసిపుచ్చింది. ఈ కేసుపై గురువారం జస్టిస్ జె.శ్రీనివాసరావు విచారణ చేపట్టారు. పోలీసులు తప్పుడు ఆరోపణలతో కేసు నమోదు చేశారని, దర్యాప్తును నిలిపివేయాలని అషురెడ్డి తరఫు న్యాయవాది కోరారు. అయితే, ప్రభుత్వ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ కేసు నమోదుకు తగిన ఆధారాలున్నాయని తెలిపారు. సుమారు రూ.10.5 కోట్ల నగదు బదిలీ ఆన్‌లైన్‌లోనే జరిగిందని, దర్యాప్తు కొనసాగించాల్సి ఉందని కోర్టుకు వివరించారు. ఇప్పటికే పిటిషనర్‌కు 41ఏ నోటీసులు జారీ చేశామని కూడా పేర్కొన్నారు. లండన్‌లో ఉంటున్న తన కుమారుడు వై.వి.ధర్మేంద్రను పెళ్లి చేసుకుంటానని నమ్మించి, అషురెడ్డి, ఆమె తల్లి పెద్ద మొత్తంలో డబ్బు వసూలు చేసి మోసం చేశారంటూ హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త వై. సత్యనారాయణమూర్తి హైదరాబాద్ సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి, దర్యాప్తును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి నిరాకరించారు. కౌంటర్లు దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశిస్తూ, తదుపరి విచారణను జూన్ 9వ తేదీకి వాయిదా వేశారు.






## 'ఇన్‌స్పెక్టర్ అవినాష్' సీజన్-2... డిఫరెంట్ క్యారెక్టర్లో ఊర్వశి రౌతేలా

**'ఇన్‌స్పెక్టర్ అవినాష్' వెబ్ సిరీస్ రెండో సీజన్‌లో నటిస్తున్న ఊర్వశి**

**ఈ సీజన్‌లో తన పాత్ర మౌనంగా అస్తిత్వ పోరాటం చేస్తుందని వెల్లడి**

**సాహసోపేతమైన భార్య పూనమ్ మిశ్రా పాత్రలో మళ్లీ కనిపించనుంది**

**నందమూరి బాలకృష్ణ 'డాకు మహారాజ్' చిత్రంతో ఊర్వశికి భారీ విజయం**

రణ్‌దీప్ హుడా ప్రధాన పాత్రలో నటించిన సిరీస్ ఇది

యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ 'ఇన్‌స్పెక్టర్ అవినాష్' రెండో సీజన్‌లో నటిస్తున్న బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా తన పాత్ర గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈ సిరీస్‌లో ఆమె నమ్మకమైన భార్య పూనమ్ మిశ్రా పాత్రను పోషిస్తున్న సంగతి తెలిసిందే. రెండో సీజన్‌లో తన పాత్రకు చోదకశక్తిగా నిలిచే భావోద్వేగం "మౌనంలో దాగి ఉన్న అస్తిత్వ పోరాటం" అని ఆమె తెలిపారు.ఈ విషయంపై ఆమె మాట్లాడుతూ, "ఈ సీజన్‌లో నా పాత్రను నడిపించే బలమైన భావోద్వేగం.. నిశ్శబ్దంలో దాగి ఉన్న మనుగడ. క్రైమ్ డ్రామాలలో చాలామంది హింస, అధికారం, యాక్షన్‌ను మాత్రమే చూస్తారు. కానీ, వాటి కింద భయం, భావోద్వేగ ఒంటరితనం దాగి ఉంటాయి. నా పాత్ర ఈ అంతర్గత సంఘర్షణను చాలా లోతుగా మోస్తుంది" అని వివరించారు.తన పాత్ర కేవలం భావోద్వేగాలతో కాకుండా, సంయమనంతో నడుస్తుందని ఊర్వశి పేర్కొన్నారు. "కొన్నిసార్లు బలం అంటే దూకుడుగా ఉండటం కాదు, నిశ్శబ్దంగా భరించడంలోనే అసలైన బలం ఉంటుంది. ఈ భావోద్వేగ సంక్లిష్టతే నన్ను ఈ పాత్రకు ఆకర్షించింది" అని ఆమె అన్నారు. యూపీకి చెందిన సూపర్ కాప్ అవినాష్ మిశ్రా నిజ జీవిత ఘటనల ఆధారంగా ఈ సిరీస్ తెరకెక్కింది. ఇందులో బాలీవుడ్ నటుడు రణ్‌దీప్ హుడా టైటిల్ రోల్‌లో నటించారు. మొదటి సీజన్ 2023లో విడుదలైంది. కాగా, బాలీవుడ్‌లో పలు చిత్రాల్లో నటించిన ఊర్వశి రౌతేలా, 2025లో నందమూరి బాలకృష్ణ సరసన 'డాకు మహారాజ్' చిత్రంతో టాలీవుడ్‌లో భారీ విజయాన్ని అందుకున్నారు. ఈ చిత్రంలోని 'దబిడి దిబిడి' పాట సోషల్ మీడియాలో సృష్టించిన సంచలనం అంతా ఇంతా కాదు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com